మంగళవారం
16-12-2025

ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

సంపుటి : 22 సంచిక : 85
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు
### విశ్రాంతి వేళ ప్రత్యేక పూజలపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, (నినాదం):** ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లో ని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది బృందావన్‌లో గల బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు ➤2వ పేజిలో..



గాయకుడు బాలు
## అందరివాడు

- మన తెలుగువాడు కావడం గర్వకారణం
- స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం
- బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

➤ మిగతా 2వ పేజిలో..

# అమరావతిలో పొట్టి శ్రీరాములు
# స్మృతివనం



58 అడుగుల విగ్రహం ఏర్పాటు

సంస్మరణ సభలో సిఎం చంద్రబాబు

**58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి చనిపోయారు**

**ఆయన ఆత్మార్పణంతో రాష్ట్రం రగిలిపోయింది**

**విజయవాడ, (నినాదం):** రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందులో 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు. ఆయన ఆత్మార్పణంతో రాష్ట్రం రగిలిపోయిందని గుర్తు చేశారు.తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు పోరాటం చేశారన్నారు. తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి చనిపోయారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆయన మృతితో తెలుగు తమ్ముళ్లు బయటకు వచ్చి పోరాడారు. దీంతో తెలుగు వాళ్లకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. త్యాగం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం 6.8 ఎకరాలు కేటాయించాం. 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. తెలుగు ప్రజల ఆస్తి అని చంద్రబాబు అన్నారు.ఇదిలావుంటే అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ ➤2వ పేజిలో..

## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి

అశ్వినీ వైష్ణవ్‌తో భేటీలో ఎఐ సెంటర్ ఏర్పాటుపై చర్చ



**న్యూఢిల్లీ, (నినాదం):** ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో నైపుణ్య గణనకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. 2లో..



కౌలు రైతులకు
## ఎపి ప్రభుత్వం శుభవార్త

లక్ష వరకు రుణం మంజూరు చేయడానికి నిర్ణయం

➤ మిగతా 2వ పేజిలో..

మెడికల్ కాలేజీలపై
## దొంగనాటకాలు

77 - అసెంబ్లీలో చర్చికు రాకుండా సంతకాల సేకరణ

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



**అనకాపల్లి, (నినాదం):** పేద వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మించాలని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీన్ని అడ్డుకునేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. అనకాపల్లిలోని తెదేపా పార్లమెంట్ పార్టీ 2వ పేజిలో..

## కన్హా శాంతివనం సందర్శించిన చంద్రబాబు
### రెయిన్ ఫారెస్ట్..వృక్షశాస్త్ర పరిశోధనలపై ప్రశంసలు



ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతివనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్

## పహల్గాం ఉగ్రదాడి కేసు
### జమ్ములోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు



పహల్గాం ఉగ్రదాడి కేసులో దర్యాప్తు చేస్తున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సోమవారంనాడు జమ్ములోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది.

## తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు
### టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులకు ఆదేశం



**తిరుమల, (నినాదం):** దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2వ పేజిలో..

## తిరుమలలో పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు
### ఏర్పాట్లను పరిశీలించిన ఛైర్మన్ నాయుడు



**తిరుమల, (నినాదం):**తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో 2వ పేజిలో..

పంచాయితీ ఎన్నికలతో
# కాంగ్రెస్ పతనం

- బిఆర్ఎస్ రెండోవిడతలోనూ అద్భుత ఫలితం
- కాంగ్రెస్ మోసాలతో ప్రజలు విసుగెత్తారు
- రేవంత్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టం
- పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపిన కెటిఆర్



**రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుందన్నారు.**

**హైదరాబాద్, (నినాదం):**కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని ప్లలె ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి తేల్చి చెప్పారని అన్నారు. ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో 2వ పేజిలో..

## వైసిపి బైక్ ర్యాలీలో ఘర్షణ

ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై
# కమీషన్ల కక్కుర్తి

**పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ అమలు - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అంబటి రాంబాబు**



**గుంటూరు, (నినాదం):** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ ప్రజా ఉద్యమం తీరును అందరూ చూస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. గత 18 నెలల కాలంగా వైసీపీ అనేక ప్రజా ఉద్యమాలు చేస్తుందని తెలిపారు.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు, రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుందన్నారు.. తాజాగా వైసీపీ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో అంబటి మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కమీషన్ల కోసం పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ తెచ్చి అమ్మేసే ప్రయత్నం చేస్తున్నారు.. రాష్ట్రంలో కోటి సంతకాలను సేకరించాలని ప్రతీ ఒక్కరి దగ్గరకు వెళ్ళిందని విమర్శించారు.. నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు.. అక్కడ నుంచి కేంద్ర కార్యాలయం వరకు ప్రజల సంతకాలు వచ్చాయన్నారు.. ప్రతి జిల్లాలో వైసీపీ నిరసనలకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చారన్నారు.. రాష్ట్రంలో అన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీ ఉండకూడదని భర్తీ చేశారని తెలిపారు.. ఇవాళ జీరో వెకెన్సీ సిస్టమ్ లేదు.. మందులు లేవు.. ప్రజారోగ్యం, విద్య కోసం 17 మెడికల్ కాలేజీలు తెస్తే వాటిని ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు..

## ఉత్తరాదిలో పెరిగిన చలి
### ఢిల్లీలో పొగమంచుతో విమానాల ఆలస్యం



**న్యూఢిల్లీ, (నినాదం):** ఉత్తర భారతదేశాన్ని చలి గడ గడలాడిస్తుంది. రాజధాని ఢిల్లీని పొగమంచు కప్పేసింది. దీంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఢిల్లీ సహా పంజాబ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోవడంతో విపరీతమైన పొంగ మంచు కమ్ముకోవడంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఉదయం పూట హైవే పై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని. దీంతో వాహనదారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో పొగమంచి విపరీతంగా కమ్మేసింది. దీంతో విమాన, రైలు రాకపోకలపై ప్రభావం పడింది. 2వ పేజిలో..

## ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు

చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.ఆలయ నిర్వహణ కమిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు

ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. అప్పలాయగుంట ఆలయం వద్ద భక్తులకు సమాచారం తెలిసేలా సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికాలయాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధిత అధికారుల తో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. తిరుమల తరహాలో తిరుచానూరు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని చెప్పారు. కర్ణాటకలోని బెలగావి లో ఆలయం నిర్మాణం, బీహార్ లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధార్మిక ప్రచురణలకు సంబంధించి ఇదివరకే ముద్రించిన పుస్తకాల పంపిణీ విషయంలో తగు సూచనలు చేసేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టీటీడీ ప్రచురణల్లో బాగా డిమాండ్ ఉన్న పుస్తకాలను పాఠకుల అభిరుచి మేరకు పునర్ ముద్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన జేఈవోకు సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ/ఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఏ/సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ సీఎఫ్ ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు ఎపి ప్రభుత్వం శుభవార్త

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకుశుభవార్త చెప్పింది. సాగు పెట్టుబడి కోసం రూ. లక్ష వరకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. పీఏసీఎస్‌ల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. కౌలు రైతులను మరింత ప్రోత్సహించే ప్రణాళికలో భాగంగా అర్హులైన కౌలు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల వివరాలు సేకరించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ వివరాల సేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంది. రుణాలు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల వంటి ముఖ్యమైన వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రుణ ప్రయోజనం పొందేందుకు లబ్దిదారులు సంబంధిత అధికారుల నుంచి జారీ చేయబడిన కౌలు పత్రాలు కలిగి ఉండాలి. కొందరు కౌలు రైతులు సహకార సంఘం పరిధిలో నివాసం ఉంటూ ఆ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలి. ఈ రుణానికి దరఖాస్తు చేసే రైతు కౌలు పత్రంలో చూపించిన సాగు భూమి ఎకరాకు తగ్గకుండా ఉండాలి. అసైన్డ్ భూములు సాగు చేస్తున్న కౌలు పత్రాలు ఉన్నవారు మాత్రం ఈ రుణాలకు అర్హులు కాదు. సొంత ఇల్లు ఉన్నవారికి లోన్ మంజూరు చేయడంలో అధిక ప్రాధాన్యత ఇస్తారు.

## అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం

నిశ్చయంతో పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం పోరాడారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అని సీఎం తెలిపారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

## కన్హా శాంతివనం సందర్శించిన చంద్రబాబు

నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

# తిరుమలలో పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు

వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం అని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం అన్నారు. ఇటీవల రూ.9కోట్లు విరాళంగా ఆయన అందించారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో తితిదే గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించాం. మంగళవారం తితిదే పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తాం అని బీఆర్ నాయుడు తెలిపారు.ఇదిలావుంటే బోర్డు సభ్యులు శాంతారం, నరేష్ కుమార్‌లతో కలిసి తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-2 ను పరిశీలించారు. ఈ సందర్భంగా లాకర్ల జారీ కేంద్రం, కళ్యాణకట్ట, అన్నప్రసాద విభాగాలను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. గత వైకుంఠ ఏకాదశి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, అయితే సాధారణ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ వేణుగోపాల్, డిప్యూటీ ఈవో (రిసెప్షన్) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలపై దొంగనాటకాలు



కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలల అంశంపై జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించేందుకు రమ్మంటే రాని ఆయన.. ఇప్పుడు కోటి సంతకాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు చేపట్టారని.. అక్కడ మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగించిన జగన్.. ప్రతిపక్షంలోనూ అదే విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఆ ఆటలు సాగవన్నారు. ఈ సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు పీలా గోవింద సత్యనారాయణ, మల్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి బైక్ ర్యాలీలో ఘర్షణ

అనంతపురం: రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలో వైసీపీ నేతలు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ బైక్ ర్యాలీలో ఒక వర్గం వారు ముందుకు వెళ్లాంటే.. మరో వర్గం వారు ముందుకు వెళ్లాలంటూ ప్రయత్నించడంతో ఈ ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు జోక్యం చేసుకుని.. ఈ ఘర్షణలో గాయపడిన వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల వారికి పోలీసులు సర్ది చెప్పారు. నగరంలోని వైసీపీ కార్యాలయం నుంచి క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు ఈ ర్యాలీ సాగింది. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనంతపురంలో వైసీపీ నేతలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్ రెడ్డితోపాటు కేతిరెడ్డి పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై కమిషన్ల కక్కుర్తి

ఈనెల 18న గవర్నర్ దగ్గరకు వెళ్ళి ఈ సంతకాల రూపంలో ఉన్న ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తామని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.. 'గతంలో మేం సెల్ఫ్ ఫైనాన్స్ సిస్టమ్ అంటేనే అలా కదరదన్న చంద్రబాబు ఇప్పుడు ఏకంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్ర చేస్తున్నారు.. ప్రైవేట్ వాళ్లకు ఇచ్చినా సిబ్బంది జీతాలు మాత్రం ప్రభుత్వం చెల్లిస్తుందట.. ఇది వారికి బొనాంజా ఇచ్చే స్కాం కాదా.. పేదవారి వైద్యాన్ని తాకట్టు పెట్టి కిక్ బ్యాగ్స్ తీసుకోవాలని చూస్తున్నారు.. 33 ఏళ్ల లీజు.. ఆ తర్వాత పొడిగించుకునే అవకాశం.. ఐదేళ్ల పాటు 1000 కోట్లు వ్యయం చేస్తే పేదవారికి ఉపయోగపడతాయి.. ప్రతి దశలో ప్రైవేటీకరణ ఉద్యమాన్ని అణిచివేయాలని చూశారు.. పార్లమెంట్ స్థాయి సంఘం నివేదికలు సైతం వక్రీకరించి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.. పార్లమెంటరీ స్థాయి సంఘం దేశంలో వైద్య కళాశాలలు మరిన్ని రావాలని చెప్పే ప్రయత్నం చేసింది.. రానున్న రోజుల్లో 70 వేల సీట్లు అందుబాటులోకి రావాలని చెప్పారు.. పీపీపీ విధానంలో పన్ను రాయితీ ఇవ్వనున్నారు కానీ ఏకంగా వాళ్లకు కట్టబెట్టమనలేదు.. ఇవాళ వైసీపీ కోటి సంతకాలు అని మొదలు పెడితే దాటిపోయాయి.. రాష్ట్ర ముఖ్యమంత్రి కమిషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం మానుకోవాలి.. 18 నెలల్లో ప్రజా వ్యతిరేకత పెరిగిందని వారు గమనించకపోతే వారి కర్మ.. ఇప్పటికైనా చంద్రబాబు పీపీపీ పై పునరాలోచించుకోవాలి.. గవర్నర్ రాష్ట్రానికి సుప్రీం కాబట్టి ఆయనకు ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తున్నాం..అని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

# తిరుమలలో ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

### సౌకర్యాలపై భక్తులతో ఆరా

తిరుమల: తిరుమలలో టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు చేశారు. సామాన్యభక్తులు ఉచిత వసతి పొందే పీఏసిలలో ఛైర్మన్ తనిఖీలు చేశారు. లాకర్లు, కళ్యాణకట్ట, భోజనశాలలో క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. సౌకర్యాలపై భక్తుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో త్వరలో మరింత అత్యాధునిక సౌకర్యాలతో టీటీడీ పీఏసిలను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వైకుంఠద్వార దర్శనాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయని తెలిపారు. మొదటి మూడురోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకన్లు కేటాయించామని పేర్కొన్నారు. మిగతా 7 రోజులు సామాన్యభక్తులు ఎలాంటి టోకన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టమని తెలిపారు. రేపు 50 అజెండా అంశాలపై పాలకమండలి సమావేశం జరగనుందని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాలలో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానని అన్నారు. ఇటీవల 9 కోట్ల రూపాయలు దాత విరాళంగా అందజేశారని తెలిపారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో టీటీడీ స్వయంగా దివ్యవృక్షాల పెంచాలను భావిస్తుందని, పలమనేరులోని టీటీడీ గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించామని తెలిపారు. దివ్యవృక్షాల ప్రాజెక్టు పై రేపు జరగబోయే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఏడు నెలలకు అవసరాలకు సరిపడా బ్లేడులను ప్రముఖ బ్లేడు తయారీ సంస్థ 17వ తేదీ విరాళంగా అందజేయనున్నారని తెలిపారు.

# పహల్గాం ఉగ్రదాడి కేసు

**న్యూఢిల్లీ,(నినాదం):** దాడి ప్రధాన సూత్రధారిగా పాకిస్థాన్ నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తొయిబా కమాండర్ జాజిద్ జాట్ ను పేర్కొంది. హహల్గాం దాడి కేసులో లష్కరే తొయిబా, దాని ఫ్రంట్ ఆర్గనేజైషన్ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'తో సహా ఏడుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జిషీటు నమోదు చేసింది. హహల్గాం దాడిలో పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్ర, వాటిని బలపరచే సాక్ష్యాలను ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. నిషేధిత ఎల్ఈటీ/టీఆర్ఎఫ్ సంస్థ ఈ కుట్రకు ప్రణాళిక రచించి దాన్ని అమలు చేసినట్టు తెలిపింది. మతం పేరు అడిగిమరీ పాక్ స్పాన్సర్డ్ ఉగ్రవాదులు ఈ దారుణానికి పాల్పడ్డారని, ఒక పౌరుడు సహా 25 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్నారని పేర్కొంది. ఈ మేరకు 1,597 పేజీల ఛార్జిషీటును ప్రత్యేక కోర్టుకు ఎన్ఐఏ సమర్పించింది. ఉగ్రదాడి అనంతరం జూలైలో చేపట్టిన ఆపరేషన్ మహదేవ్‌లో భారత బలగాలు మట్టుబెట్టిన ముగ్గురు పాక్ ఉగ్రవాదుల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఈ ఉగ్రవాదులను ఫైసల్ జాట్ అలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్గానిగా పేర్కొంది. ఈ ముగ్గురితో పాటు సాజిద్ జాట్, ఎల్ఈటీ/టీఆర్ఎఫ్‌పై వివిధ సెక్షన్ల కింద అభియోగాలను మోపింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే కారణంగా జూన్ 22న అరెస్టు చేసిన మరో ఇద్దరు నిందితులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌ల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఇంటరాగేషన్‌లో ఈ ఇద్దరూ దాడిలో ప్రమేయమున్న మరో ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఈ ముగ్గురూ ఎల్ఈటీ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పనిచేసిన పాక్ ఉగ్రవాదులని అంగీకరించారు.పాక్‌కు చెందిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టు సాజిద్ జాట్. ఇతనిపై ఎన్ఐఏ రూ.10 లక్షల రివార్డు కూడా ప్రకటించింది.

అతని అసలు పేరు హబీబుల్లా మాలిక్. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని కసూర్ జిల్లావాసి. సైఫుల్లా, నోమి, నూమన్, లంగ్డా, అలీ సాజిద్, ఉస్మాన్ హబీబ్, షాని అనే పేర్లు కూడా ఇతనికి ఉన్నాయి. టీఆర్ఎఫ్ టాప్ కమాండర్‌గా జమ్మూకశ్మీర్‌లో జరిగిన పలు ప్రధాన ఉగ్రదాడుల్లో ఇతని ప్రమేయం ఉంది. 2022 అక్టోబర్‌లో యూఏపీఏ కింద అధికారికంగా వాంటెడ్ టెర్రరిస్టుగా ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో ఎల్ఈటీ ప్రధాన కార్యాలయం నుంచి ఇతను భారత్‌లో ఉగ్రవాదాన్ని నడిపించే నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాడని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. భారత ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారంటూ సాజిత్ జాట్‌పై పలు ఛార్జిషీటు సైతం ఎన్ఐఏ నమోదు చేసింది. కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత టెర్రర్ నెట్‌వర్క్‌ను నడుపుతున్న అత్యత ప్రమాదకరమైన వ్యక్తుల్లో ఒకరిగా సాజిద్‌ను భద్రతా సంస్థలు చెబుతున్నాయి.

## వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌కు ఉచ్చు - విచారణకు ఎస్సీ కమిషన్ ఆదేశాలు

అమరావతి: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌కు ఉచ్చు బిగుస్తోంది. హఫీజ్ ఖాన్‌పై విచారణకు ఎస్సీ కమిషన్ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల్లో ఆయనపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని జిల్లా ఎస్పీని ఎస్సీ కమిషన్ ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తనకు డిప్యూటీ మేయర్ పదవి ఇస్తానని అప్పటి కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మోసం చేశారంటూ ఫ్యాషన్ డిజైనర్ శోభారాణి డిసెంబర్ 13వ తేదీన ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. డిప్యూటీ మేయర్ పదవికి తనను రూ. 25 కోట్లు డిమాండ్ చేశారని ఎస్సీ కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొంది. తాను అప్పు చేసి రూ. 3.7 కోట్లు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు ఇచ్చినట్లు శోభారాణి వెల్లడించింది. హఫీజ్ ఖాన్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డడమే కాకుండా.. తనపై హత్యాయత్నం సైతం చేశాడని శోభారాణి ఆరోపించారు. తనకు, తన కుటుంబ సభ్యులకు హఫీజ్ ఖాన్ నుంచి ప్రాణ హాని ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. నేపథ్యంలో తమకు రక్షణ కల్పించి.. న్యాయం చేయాలని మహిళా కమిషన్‌ను శోభారాణి ఆశ్రయించిన సంగతి తెలిసిందే. హఫీజ్‌ఖాన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఏపీ మహిళా కమిషన్ సైతం ఆదేశించింది. ఇదే విషయంపై గతంలో పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసిన విషయం విదితమే. శోభారాణికి రక్షణ కల్పించి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఇప్పటికే మహిళ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

## పంచాయితీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం

చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని వ్యాఖ్యానించారు. అరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపెట్టులాంటివని అన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, పల్లె పల్లెనా అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని అన్నారు.కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. రెండేళ్లుగా కాంగ్రెస్ సర్కారు చేస్తున్న అరాచకాలు, మోసాలు, అవినీతి కుంభకోణాలపై అనునిత్యం బీఆర్ఎస్ సాగిస్తున్న సమరాన్ని గుండెల నిండా ఆశీర్వదిస్తున్న తెలంగాణ సమాజానికి శిరస్సు వంచి పాదాభివందనలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి విడిపించే ఈ పోరాటాన్ని తమ భుజాలపై మోస్తున్న గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతం అన్నారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుంది' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## గాయకుడు బాలు అందరివాడు

హైదరాబాద్: ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (ఃఖ అరజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

## ఉత్తరాదిలో పెరిగిన చలి

ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఒకేసారి 100 కు పైగా విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాదు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సమాచారం. మరోవైపు పొగమంచు కారణంగా సుమారు వంద రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఢిల్లీలో పొగమంచు పరిస్థిసి నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు కీలక సూచన జారీ చేసింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానాల స్టేటస్ చెక్ చేసుకోవాలని తెలిపింది. ఎయిర్‌లైన్ సిబ్బంది వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, ఢిల్లీ విమానాశ్రయ అధికా రులతో సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపింది. భద్రతా ప్రోటోకాల్ కు అనుగుణంగా పనిచేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ పేర్కొంది. మరోవైపు ఇండిగో, ఎయిర్ ఇండియా వాతావరణ పరిస్థితిలు దృష్ట్యా పలు విమా నాలు రద్దు కాగా, మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపింది. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవాలంటే వెబ్ సైట్స్ కి వెళ్లి చెక్ చేసుకోవాల్సిందిగా సూచించింది.

## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఓ.తిబిజ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు. అలాగే కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.



## గాంధారి చరిత్రలో రేణుక సంజు యాదవ్ సువర్ణాక్షరాలతో విజయం

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం)**

కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థి రేణుక సంజు యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించి గాంధారి ప్రజల మనసులను గెలుచుకున్నారు. డబ్బు, ప్రలోభాలు, భయభ్రాంతుల రాజకీయాలకు చెక్ పెడుతూ గాంధారి ప్రజలు ఈసారి ఓ చరిత్రాత్మక తీర్పు ఇచ్చారు. ఎన్నో ఎన్నికల హడావుడి మధ్య, ఈసారి గాంధారి నేల నిశ్శబ్దంగా కానీ గట్టిగా తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇది బలంతో గెలిచిన విజయం కాదు, బంధంతో సాధించిన గెలుపు. ప్రలోభాలతో కాదు, ప్రజల విశ్వాసంతో నిలిచిన విజయ జెండా ఇది. ఈ విజయం ఒక్క వ్యక్తిదీ కాదు, ఒక్క కుటుంబానిదీ కాదు. ఇది గాంధారి ప్రజల స్వాభిమానానికి, ప్రజాస్వామ్య ధైర్యానికి వచ్చిన ఘన గెలుపు. నిన్నటి వరకు మాటలకే పరిమితమైన మార్పు, ఈరోజు ఓట్ల రూపంలో కనిపించింది. రాజకీయాల చీకటిలో వెలిగిన ఒక దీపంలా, ఓటు విలువను గుర్తు చేసిన తీర్పు ఇది. ఓటు అమ్ముడుపోతే భవిష్యత్తు బానిస అవుతుంది అనే సందేశాన్ని గాంధారి నేలే చరిత్రకు సాక్ష్యంగా నిలిపింది.ఈ ఘన విజయంతో గెలుపొందిన రేణుక సంజు యాదవ్ కు హృదయపూర్వక అభినందనలు. గెలిచిన వారికే కాదు, తలెత్తి ఓటు వేసిన ప్రతి గాంధారి పౌరుడికీ ఇది ఘన విజయం.

## పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**నూతన సర్పంచ్ కేరోత్ గీత దేవ్ సింగ్**

**ఖమ్మం, డిసెంబర్ 15(నినాదం ):**



పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా ఈ పదవీకాలంలో పని చేస్తానని ఇర్లపూడి గ్రామ నూతన సర్పంచ్ గీత దేవ్ సింగ్ అన్నారు. సోమవారం ఆమె తన నివాసంలో మాట్లాడుతూ నా భర్త అయినా మాజీ సర్పంచ్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో నిలిచిపోయిన అన్ని పనులను ముందస్తుగా చేపడతారని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు పెద్దపీట వేస్తూ, ఆయా వార్డుల్లో వీధిలైట్లోపాటు మురుగు నిలవ లేకుండా చర్యలు చేపడతానని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలో నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం చేయవలసిన అభివృద్ధి పనులపై వారితో సమీక్ష చేపట్టే విధంగా గ్రామ అధికారుల తోడ్పాటు తీసుకుంటారని అన్నారు.



## గ్రామ అభివృద్ధికి పట్టం కట్టండి

**గెలిచిన సర్పంచులతో రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మల్లి బాబు యాదవ్**

**ఖమ్మం, డిసెంబర్ 15(నినాదం):**

ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన సర్పంచులు గతం కంటే మెరుగ్గా గ్రామాలను అభివృద్ధి చేయాలని, దాని కొరకు పూర్తిగా నిధులు సమీకరించడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దలు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంత రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్ సహకారంతో నేను, నాతో పాటు ఇంకా నాయకులు పూర్తిగా సహకరించగలరని, జిల్లా కాంగ్రెస్ నాయకులు కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ హామీ ఇచ్చారు.

రెండో విడత పోలింగ్ దశలో కొమ్మినేపల్లి, రిక్కి తండా గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో విజయభేరి మ్రోగించిన క్రమంలో రిక్కి తండా ఉపసర్పంచ్ కు పోటీ పెరగడం వలన సోమవారం నాడు మల్లి బాబు యాదవ్ సమక్షంలో పరిమి శెట్టి సాంబయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ కొమ్మినేపల్లి, రిక్కి తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ ధరావత్ అనురాధ, గుగులోతు రమాదేవి, మరియు ఉప సర్పంచ్ లు మేకల మల్లికార్జునరావు, పరిమిశెట్టి సాంబయ్యలను, వార్డు మెంబర్ల కు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ అంటే గ్రామానికి మొదటి పౌరుడు మాత్రమే కాకుండా గ్రామానికి సంబంధించి అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాజకీయాలు వర్గాలకతీతంగా అందరినీ కలుపుకొని పోవాలని, వర్గాలు కేవలం ఎన్నికలకు ముందు మాత్రమే ఉండాలని మల్లి బాబు యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, గుగులోతు రవి మద్దినేని రమేష్ బాబు,తోటకూరి భద్రయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, దిండిగల శబరి నాథ్, షేక్ రబ్బానీ పాషా, ధరావత్ లాలు జన్నారపు లింగయ్య అంబడిపూడి అప్పయ్య, వార్డు మెంబర్లు భానోత్ బుజ్జి జాటోత్ కవిత, చిన్నబోయిన అరుణ ఉబ్బని నాగార్జున, పర్మిశెట్టి సాంబయ్య కురుసం రామ్మూర్తి, గుగులోతు కిషన్,గుగులోత్ మంగ్యా, మరియు గ్రామ పెద్దలు ఉబ్బని రాములు, ఉబ్బని భద్రయ్య చిన్నబోయిన కృష్ణ, కానబోయిన బిక్షం జాటోత్ రామ కురుసం రవి, లకావత్ రాములు బానోతు భీముడు, బానోత్ దేవ్ సింగ్ బానోత్ దానియా మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మహాశయులకు ధన్యవాదాలు

**నూతనంగా ఎన్నికైన భైరవునిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మణరావు**

**పాలేరు డిసెంబర్ 15 ( నినాదం)**



నేలకొండపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటరు మహాశయులకు భైరవునిపల్లి గ్రామ నూతన సర్పంచ్ గుండపునేని లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాబివృకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. తన విజయం భైరవునిపల్లి గ్రామ ప్రజల విజయమన్నారు. తర తమ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన తనతో పాటు పంచాయతీ పాలకవర్గం మొత్తం గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు లక్ష్మణరావు. ప్రతి ఒక్కరూ తమకు సహకరిస్తే భైరవునిపల్లి గ్రామ పంచాయతీని జిల్లా ని ఉత్తమ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో గ్రామ సర్పంచ్ పార్టీ నాయకులు గోళ్ల శ్రీనివాస రావు, మరికంటి రమేష్, గండు సైదులు, పోలంపల్లి పిచ్చయ్య,సిపిఐ నాయకులు కనకబండి శీతరాములు, మల్లెబోయిన ఉపేందర్, బాలిన కృష్ణ, తెలుగు దేశం పార్టీ నాయకులు నూక హనుమంతరావు, ఉపసర్పంచ్ ఆలేటి మహేష్, వార్డు సభ్యులు పోలంపల్లి వీరగోపి, పెద్దపాక వెంకన్న, వేనేపల్లి రాజేష్, గోపి ఉపేందర్, పెద్దపాక నాగేశ్వరరావు పోలంపల్లి పుష్ప, బాలిన నందిని, పెద్దపాక మంగమ్మ, ముత్యాల వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యతతో విజయాలు సొంతం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ అండ్ స్కిల్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం)**







విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యతను పెంచుకుం టే జీవితంలో విజయాలు సొంతం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీ ప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పోలే పల్లి షిరిడి సాయినాథ్ నగర్ భద్రా ద్రి కాలనీలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ అండ్ స్కిల్ సెంటర్ ను ప్రారంభించి, కేం ద్రీయ విద్యాలయ సంఘటన్ ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్ట ర్ అనుదీప్ దురిశెట్టి జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అత్యున్నత విద్యను ప్ర భుత్వ రంగంలో అందించే సంస్థలు గా కేంద్రీయ విద్యాలయాలకు మం చి పేరు ఉందని, కేంద్రీయ విద్యాలయాలలో అడ్మిషన్ల కొరకు కలెక్టర్ గా తనకు అనేక దరఖాస్తులు వస్తా యని, ఈ విద్యాలయంలో చదవా లని బయట మంచి డిమాండ్ ఉం దని అన్నారు.కేంద్రీయ విద్యాల యాల్లో చదివేందుకు అవకాశం వ చ్చిన ప్రతి విద్యార్థి అదృష్టవంతు డని, చిన్నతనంలో తనకు ఇటు వంటి మంచి విద్యాలయాల్లో చదువుకునే అవకాశం లభించలేదని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న సదుపాయాలను ఎంత మెరుగ్గా వినియోగించుకుంటా మనే దానిపై మన సక్సెస్ ఆధారపడి ఉంటుందని కలెక్టర్ అన్నారు.కేంద్రీయ విద్యాలయంలో చదివే విద్యార్థులు క్రీడలలో, అకడమిక్స్ లో సమాం తరంగా రాణిస్తున్నారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దేశంలో మంచి పౌరులు గా విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి సమగ్ర అభివృద్ధికి కేంద్రీయ విద్యాలయాలు దోహద పడుతు న్నాయని అన్నారు.జీవితంలో మ నం విజయాల వెనుక పరిగెత్త వద్దని, మనకు ఆసక్తి ఉన్న రంగాలలో విశిష్టమైన నైపుణ్యత పెంచుకుంటే విజయాలు వాటంతటవే మనకు వస్తాయని తెలిపారు. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి క్రీడాకారులు సైతం ఒకే రోజు గొప్పవారు కాలేదని, రెగ్యులర్ గా ప్రాక్టీస్ చేస్తూ తమ నైపుణ్యతకు పదును పెట్టడం వల్ల అనేక విజయాలు సాధించారని, వారి నుంచి మనం ఆ స్ఫూర్తి నేర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులు ఎల్లప్పుడూ ఏ లక్ష్యాన్ని అసాధ్యంగా భావించవద్దని, చిన్నతనంలో తాను కూడా సివిల్ సర్వీసెస్ పెద్ద పెద్ద స్కూల్స్ లో చదివే వారి కోస మేనని భావించానని, రోజులు గడిచే కొద్దీ తాను కూడా ఇతరుల తో పోటీ పడవచ్చని భావించి సివిల్స్ పరీక్షలు రాశానని, పలుమార్లు వైఫల్యం చెందినప్పటికీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ మరో సారి ప్రయత్నించడం వల్ల విజయం సాధించానని కలెక్టర్ తెలిపారు. మనకు ఆసక్తి గల రంగంలో నైపు ణ్యత సాధించడం కోసం చాలా కష్టపడాల్సి ఉంటుందని, అదే సమయంలో మనపై నమ్మకంఎప్పు డు వదలవద్దని, కష్టం, నమ్మకం కలిస్తే ఎంత పెద్ద లక్ష్యమైన సాధ్యం అవుతుందని అన్నారు. నైపుణ్యత పెంపొందించుకోవడం జీవితాంతం కొనసాగించాలని, విజయాలు జీవన ప్రయాణంలో ఒక భాగంగా మాత్రమే పరిగణించాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు పీఎం శ్రీ కేంద్రీయ పాఠశాల చైర్మన్ అయి న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు వీక్షకులను విశేషంగా ఆక ట్టుకున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు మెరిట్ సర్టిఫి కెట్లు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కవీంద్రరాయ్, టీచర్లు నసీరుద్దీన్ బాబా, సిహెచ్. నరేంద్ర కుమార్, అనిల్ భట్, తన్మాయి, ఊర్మిళ, విభాష, మమత, త్రినేత్ర తదితరు లు పాల్గొన్నారు.

## హామీల అమలులో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**ఏకగ్రీవంగా సర్పంచులను, వార్డు సభ్యులను అభినందించిన బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి**

**ఆర్మూర్, డిసెంబర్ 15 (నినాదం)**





రెండేండ్లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయక ప్రజలను మోసం చేసిందని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. సోమవారం బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన వేల్పూర్ గ్రామములోని ఎమ్మెల్యే స్వగృహంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గెలిచిన సర్పంచులతో, వార్డు సభ్యులతో ప్రత్యేక అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, మర్యాదపూర్వకంగా కలిసిన మానాలా గ్రామ, వివిధ తండల నుండి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు మానాల సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్,మాలవత్ రాందాస్ సర్పంచ్, గుగులోత్ వినోద్ ఉప సర్పంచ్, బడి తండా సరితా తిరుపతి సర్పంచ్, యశోద బానోత్ ఉప సర్పంచ్, దేగవత్ తండా మాలవత్ రజిత సర్పంచ్, గుగులోత్ బలరాం ఉప సర్పంచ్, లావుడియా గంగాధర్ ఉప సర్పంచ్ వీరుని తండా, 4 గ్రామాల పంచాయతీ లకు సంబంధించి సుమారు 30 వార్డు మెంబర్లు వీరందరికి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మానాలా ను స్ఫూర్తిగా తీసుకొని బాల్కొండ నియోజకవర్గం లోని 3 వ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించి బీఆర్స్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఆనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏ కాంగ్రెస్ నాయకులు గ్యారంటీ కార్డులు తీసుకుని ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అడిగారు ఇప్పుడు అదే నాయకులు సర్పంచ్ ఎన్నికల్లో ఓట్లు వేయమని మళ్లీ మీ ఇంటికి వస్తున్నారు.మహిళలకు ఇస్తానన్న 2500 పెన్షన్, 2000 నుండి 4 వేలకు పెంచుతానన్న ఆసరా పెన్షన్, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, వడ్లకు 500 బోనస్, విద్యార్థులకు 5 లక్షల గ్యారెంటీ కార్డు, రెండు లక్షల ఉద్యోగాలు ఇలా అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క ఆమె కూడా కాంగ్రెస్ నాయకులు అమలు చేయలేదన్నారు. ఇప్పుడు మళ్లీ అదే నాయకులు సర్పంచ్ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ముందుకు వస్తున్నారు . కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వారు చేసిన మోసాన్ని ఒకసారి గుర్తు చేసుకుని ఈ సర్పంచ్ ఎన్నికల్లో ఓట్లు వేయాల్సిందిగా నియోజకవర్గ ప్రజలను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అధికారంలో మేమే ఉన్నాం మాకు ఓటు వేయకుంటే మీ గ్రామాల అభివృద్ధికి నిధులు రావని కాంగ్రెస్ పార్టీ నాయకులు భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నుండి 15వ ఫైనాన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి 14వ ఫైనాన్స్ ద్వారా డైరెక్ట్ గా నిధులు గ్రామ పంచాయతీ కి నిధులు వస్తాయని వాటిని ఆపడానికి ఎవరికి అధికారం ఉండదని, ప్రజలు గమనించాలన్నారు. కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తామని ఈ ఎన్నికల కోసం కుల సంఘ సభ్యులను మభ్య పెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, గడిచిన రెండేండ్లలో మీరెన్ని కుల సంఘ భవనాలు నియోజకవర్గంలో కట్టించానని,గత ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో బాల్కొండ నియోజకవర్గంలో వందలాది కుల సంఘ భవనాలను మేము కట్టించామన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసింది ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మానాల గ్రామంలో గాని, దేగవతాండాలో అక్కడ ప్రజలు ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ ఎన్నికల్లో ఓడించి చూపించినటువంటి స్ఫూర్తిని మూడో విడత ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో కూడా చూపెట్టాలని, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

## గ్రామ పెద్దల సహకారంతో మరింతగా అభివృద్ధి పనులు చేస్తా

**వేపకుంట్ల నూతన సర్పంచు రమాదేవి**

**ఖమ్మం, డిసెంబర్ 15(నినాదం ):**



గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్ధిపై దృష్టి సారిస్తారని వేపకుంట్ల నూతన సర్పంచు పారుపల్లి రమాదేవి రాజా అన్నారు. సోమవారం తన నివాసంలో ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకుల సహకారంతో గ్రామానికి కావలసిన మౌలిక వసతి ల పై దృష్టి సారించి,వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానా ని అన్నారు.

## మంత్రి తుమ్మల కృషి ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తా

**చిమ్మపూడి నూతన సర్పంచ్ కొట్టేరు నర్సిరెడ్డి**

**ఖమ్మం, డిసెంబర్ 15(నినాదం):**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వ రావు కృషి ద్వారా గ్రామంలో చేయవలసిన అభివృద్ధి పనులపై దృశసరిస్తారని చిమ్మపూడి నూతన సర్పంచ్ కొట్టేరు నర్సిరెడ్డి అన్నారు. సోమవారం నా తన నివాసంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసుదలపై ముందస్తుగా విష్ణు సారించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. గ్రామం సరిహద్దు నుండి చివరి వరకు సీసీ రోడ్ నిర్మాణానికి గ్రామ పెద్దల సహకారంతో మంత్రి నిధులతో రోడ్డు చేపట్టే విధంగా కృషి చేస్తానాని అన్నారు.

## మాక్లూర్, డొంకేశ్వర్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులుగా గోపు రంజిత్, నక్కల భూమేష్

**ఉత్తర్వులు జారీ చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి**

**పనిచేసే వారికే సముచిత స్థానమని స్పష్టీకరణ**

**ఆర్మూర్, డిసెంబర్15 (నినాదం)**





నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజక వర్గంలోని రెండు మండలాలకు బీఆర్ఎస్ పార్టీ కొత్త అధ్యక్షులను నియమించారు. మాక్లూర్ మండలానికి గోపు రంజిత్, డొంకేశ్వర్ మండలానికి నక్కల భూమేష్ లను బీఆర్ఎస్ అధ్యక్షులుగా నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మాక్లూర్ మండల పార్టీ అధ్యక్షుడుగా నియమితుడైన గోపు రంజిత్ గుంజిలీ గ్రామానికి చెందిన వారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ అయిన రంజిత్ బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కూడా పార్టీ బలోపేతానికి పాటుపడుతున్నారు. తాజాగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో గుంజిలీ గ్రామ సర్పంచిగా పోటీ చేసిన తన సోదరుడు గోపు గోపీ ని 546 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ద్వారా రంజిత్ పార్టీ పెద్దల దృష్టి నాకర్షించారు. అలాగే డొంకేశ్వర్ మండలం గాదెపల్లి గ్రామానికి చెందిన నక్కల భూమేష్ బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న క్రమశిక్షణ కలిగిన సీనియర్ నేతగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో వారిద్దరినీ మండల శాఖల బీఆర్ఎస్ అధ్యక్ష పదవులు వరించాయి. ఇదిలావుండగా గుంజిలీ గ్రామ సర్పంచిగా బీఆర్ఎస్ అభ్యర్థి గోపీని భారీ మెజారిటీతో గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన రంజిత్ ను జీవన్ రెడ్డిఅభినందించారు. కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత గౌరవం లభిస్తుంద న్నారు. మాక్లూర్, డొంకేశ్వర్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులుగా నియమితులైన రంజిత్, భూమేష్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్షనర్లను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది

**విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం)**



రాష్ట్ర అభివృద్ధికి జీవితకాలం సేవలందించిన పెన్షనర్లను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిజామాబాద్ జిల్లా శాఖ ఆహ్వానం మేరకు అఖిల భారత పెన్షనర్స్ డే సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీల 2025 ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉండగా, వాటి పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. పెన్షన్ల బకాయిలు, వైద్య సౌకర్యాలు, ఆరోగ్య బీమా, డి.ఏ. బకాయిలు వంటి మౌలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగులు భిక్ష అడిగే స్థితికి కాకుండా, గౌరవప్రదమైన జీవితం గడపాల్సిన హక్కు ఉందని, ఆ హక్కుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా తాను అసెంబ్లీలోనూ, ప్రజల మధ్య ఉండి నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజా కార్యక్రమాలకు పరిమితమై, పెన్షనర్ల వాస్తవ సమస్యలను పక్కన పెట్టడం దురదృష్టకరమని విమర్శించారు. ఆరోగ్యం, ఐక్యత, సామాజిక స్ఫూర్తిని పెంపొందించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ప్రశంసనీయం అయినప్పటికీ, వాటితో పాటు పెన్షనర్ల జీవన భద్రతకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు, వివిధ శాఖల ప్రతినిధులు, క్రీడల్లో పాల్గొన్న పెన్షనర్స్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో భారీగా క్రిస్టమస్ ర్యాలీ

**పెద్ద ఎత్తులో పాల్గొన్న క్రిస్టియన్ భక్తులు**

**మణుగూరు డిసెంబర్ 15 (నినాదం):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో క్రిస్టమస్ వేడుకలు సందర్భంగా సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. క్రీస్తు జన్మదినం పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తులో ర్యాలీలో పాల్గొని క్రీస్తు మహారాజుకు జై అంటూ నినాదాలు పలికారు. మానవుల పాపాల పరిరక్షణ కోసం 2000 సంవత్సరాల క్రితం మానవుడిగా భూమిపైకి వచ్చిన ఏసుక్రీస్తు పాప వినాశనం కోసం తన ప్రాణాలను త్యాగం చేసి పాపులను రక్షించారు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. లోక రక్షకుడు పాప విముక్తి దు ఏసుప్రభు జన్మదినం యావత్ ప్రపంచవ్యాప్తంగా వెలుగులు నింపే దినంగా రూపొందుతుందని వారి పేర్కొన్నారు. యూదుల చేతిలో బలైపోయిన ఏసుక్రీస్తు మూడవరోజు సమాధి నుంచి లేవడం ప్రపంచానికి యేసుప్రభు దేవుడిగా పిలవబడ్డాడని వారు పేర్కొన్నారు. ఏసుప్రభు కార్చిన రక్తపు పేర్లలో పాపుల రక్షణ కోసం ఆయన అందించిన త్యాగఫలం ఆయన చూపిన శాంతి మార్గం భక్తి మార్గం యావత్ ప్రపంచాన్ని కుదిపివేసిందని వారి పేర్కొన్నారు. ఏసుప్రభు చూపించిన శాంతి బోధలు పాప క్షమాపణ సమాధర్మం లాంటివి నేటి సమాజంలో కరువైపోతున్నాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తన కంట్లో ఉన్న దూలాన్ని ఉంచుకొని ఎదుటివాడి కంట్లో ఉన్న నలుసుని వెతకడం మానవులు తీవ్రత తప్పిదానికి పాల్పడుతున్నట్లు వారి పేర్కొన్నారు. ప్రపంచంలో ఎంతోమంది గుడ్డివారికి కుంటివారికి కంటి చూపును భాగ్యం చేసి కాళ్లు చేతులు ప్రసాదించి ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసిన గొప్ప దేవుడు ఏసుప్రభు అని పేర్కొన్నారు. ఏసు అనగా రక్షకుడు అని అర్థం ఆయన పేరులోనే శాంతి దూత పాప విమోచన దూతగా పేరు యేసు ప్రభువుకు ఉందని వారి పేర్కొన్నారు. క్రీస్తు జన్మ వృత్తాంతం యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యం కలిగించిందని యెహోవా దేవుడు స్ఫూర్తితో మానవ రూపంలో ఏసుప్రభు భూమి పైకి రావడం జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రయాస పడి భారము మోస్తున్న సమస్త జనులారా నా యొద్దకు రండి మీకు విశ్రాంతిని కలగ చేస్తానన్న మహోన్నత వ్యక్తి యేసుప్రభుని వారు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మణుగూరు పట్టణం లో ఉన్న అన్ని క్రీస్తు దేవాలయాల పాస్టర్స్ విశ్వాసులు భక్తులు పెద్ద ఎత్తులో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.



## మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్‌గా మహేష్

**పాలేరు డిసెంబర్ 15 ( నినాదం)**

నేలకొండపల్లి స్థానిక మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ గా మద్దినేని మహేష్ ను ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన పోలింగ్ అనంతరం జరిగిన నూతన పాలకవర్గం సమావేశంలో ఉప సర్పంచ్ ఎన్నికలో వివిధ కారణాల వలన నిలిచిన ఎన్నిక ను సోమవారం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారుల సమక్షంలో జరిగిన పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక లో టీడీపీ కి చెందిన 10 వ వార్డు సభ్యులు మద్దినేని మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్,కాంగ్రెస్, స్వతంత్రులు బలపరిచారు. ఈ సందర్భంగా ఆయన ను సర్పంచ్ వెంకటలక్ష్మి, టీడీపీ నాయకులు పావులూరి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్.తో పాటు పలువురు అభినందించారు.మండలం లోని గువ్వలగూడెం లో బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తులో బీఆర్ఎస్ కు చెందిన మన్నె రమేష్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.అదే విధంగా మంగాపురం తండాలో ఆయన ను సర్పంచ్ వెంకటలక్ష్మి,టీడీపీ నాయకులు పావులూరి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ తో పాటు పలువురు అభినందించారు.మండలం లోని గువ్వలగూడెం లో బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తులో బీఆర్ఎస్ కు చెందిన మన్నె రమేష్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.అదే విధంగా మంగాపురంతండా లో 8 వ వార్డు కు చెందిన డి.నాగరాజు ను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు.ఆయన ను సర్పంచ్ దీరావత్ ఆశోక్రాణి,దీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు అభినందించారు.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం

## 58 అడుగుల విగ్రహం ఏర్పాటు

## సంస్మరణ సభలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబర్ 15 (నినాదం):** రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందులో 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు. ఆయన ఆత్మార్పణంతో రాష్ట్రం రగిలిపోయిందని గుర్తు చేశారు.తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం



కావాలని పొట్టి శ్రీరాములు పోరాటం చేశారన్నారు. తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి చనిపోయారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆయన మృతితో తెలుగు తమ్ముళ్లు బయటకు వచ్చి పోరాడారు. దీంతో తెలుగువాళ్లకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. త్యాగం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం 6.8 ఎకరాలు కేటాయించాం. 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. తెలుగు ప్రజల ఆస్తి అని చంద్రబాబు అన్నారు. ఇదిలావుంటే అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం పోరాడారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అని సీఎం తెలిపారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

# వైసిపి బైక్ ర్యాలీలో ఘర్షణ

**అనంతపురం, డిసెంబర్ 15 (నినాదం):** రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలో వైసీపీ నేతలు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ బైక్ ర్యాలీలో ఒక వర్గం వారు ముందుకు వెళ్లాంటే.. మరో వర్గం వారు ముందుకు వెళ్లాలంటూ ప్రయత్నించడంతో ఈ ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు జోక్యం చేసుకుని.. ఈ ఘర్షణలో గాయపడిన వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల వారికి పోలీసులు సర్ది చెప్పారు. నగరంలోని వైసీపీ కార్యాలయం నుంచి క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు ఈ ర్యాలీ సాగింది. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనంతపురంలో వైసీపీ నేతలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్ రెడ్డితోపాటు కేతిరెడ్డి పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై కమీషన్ల కక్కుర్తి

## పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ అమలు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అంబటి రాంబాబు

**గుంటూరు, డిసెంబర్ 15 (నినాదం):** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ ప్రజా ఉద్యమం తీరును అందరూ చూస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. గత 18 నెలల కాలంగా వైసీపీ అనేక ప్రజా ఉద్యమాలు చేస్తుందని తెలిపారు.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు, రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుందన్నారు.. తాజాగా వైసీపీ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో అంబటి మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కమిషన్ల కోసం పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ తెచ్చి అమ్మేసే ప్రయత్నం చేస్తున్నారు.. రాష్ట్రంలో కోటి సంతకాలను సేకరించాలని ప్రతీ ఒక్కరి దగ్గరకు వెళ్ళిందని విమర్శించారు.. నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు.. అక్కడ నుంచి కేంద్ర కార్యాలయం వరకు ప్రజల సంతకాలు వచ్చాయన్నారు.. ప్రతి జిల్లాలో వైసీపీ నిరసనలకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చారన్నారు.. రాష్ట్రంలో అన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీ ఉండకూడదని భర్తీ చేశారని తెలిపారు.. ఇవాళ జీరో వెకెన్సీ సిస్టమ్ లేదు.. మందులు లేవు.. ప్రజారోగ్యం, విద్య కోసం 17 మెడికల్ కాలేజీలు తెస్తే వాటిని ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈనెల 18న గవర్నర్ దగ్గరకు వెళ్ళి ఈ సంతకాల రూపంలో ఉన్న ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తామని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.. 'గతంలో మేం సెల్ఫ్ ఫైనాన్స్ సిస్టమ్ అంటేనే అలా కదరదన్న చంద్రబాబు ఇప్పుడు ఏకంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్ర చేస్తున్నారు.. ప్రైవేట్ వాళ్లకు ఇచ్చినా సిబ్బంది జీతాలు మాత్రం ప్రభుత్వం చెల్లిస్తుందట.. ఇది వారికి బొనాంజా ఇచ్చే స్కాం కాదా.. పేదవారి వైద్యాన్ని తాకట్టు పెట్టి కిక్ బ్యాగ్స్ తీసుకోవాలని చూస్తున్నారు.. 33 ఏళ్ల లీజు.. ఆ తర్వాత పొడిగించుకునే అవకాశం.. ఐదేళ్ల పాటు 1000 కోట్లు వ్యయం చేస్తే పేదవారికి ఉపయోగపడతాయి.. ప్రతి దశలో ప్రైవేటీకరణ ఉద్యమాన్ని అణిచివేయాలని చూశారు.. పార్లమెంట్ స్థాయి సంఘం నివేదికలు సైతం వక్రీకరించి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.. పార్లమెంటరీ స్థాయి సంఘం దేశంలో వైద్య కళాశాలలు మరిన్ని రావాలని చెప్పే ప్రయత్నం చేసింది.. రానున్న రోజుల్లో 70 వేల సీట్లు అందుబాటులోకి రావాలని చెప్పారు.. పీపీపీ విధానంలో పన్ను రాయితీ ఇవ్వనున్నారు కానీ ఏకంగా వాళ్లకు కట్టబెట్టమనలేదు.. ఇవాళ వైసీపీ కోటి సంతకాలు అని మొదలు పెడితే దాటిపోయాయి.. రాష్ట్ర ముఖ్యమంత్రి కమిషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం మానుకోవాలి.. 18 నెలల్లో ప్రజా వ్యతిరేకత పెరిగిందని వారు గమనించకపోతే వారి కర్మ.. ఇప్పటికైనా చంద్రబాబు పీపీపీ పై పునరాలోచించుకోవాలి.. గవర్నర్ రాష్ట్రానికి సుప్రీం కాబట్టి ఆయనకు ప్రజాభిప్రాయాన్ని తెలియజేస్తున్నాం..అని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

## పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి

## అశ్వినీ వైష్ణవ్‌తో భేటీలో ఎఐ సెంటర్ ఏర్పాటుపై చర్చ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 15 (నినాదం):** ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో నైపుణ్య గణనకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఓ.తిబిజ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు. అలాగే కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.



# కన్హా శాంతివనం సందర్శించిన చంద్రబాబు





## రెయిన్ ఫారెస్ట్..వృక్షశాస్త్ర పరిశోధనలపై ప్రశంసలు

**రంగారెడ్డి, డిసెంబర్ 15 (నినాదం):** ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతివనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నెషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమిని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

# మెడికల్ కాలేజీలపై దొంగనాటకాలు

## అసెంబ్లీలో చర్చకు రాకుండా సంతకాల సేకరణ

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**అనకాపల్లి, డిసెంబర్ 15 (నినాదం):** పేద వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మించాలని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీన్ని అడ్డుకునేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. అనకాపల్లిలోని తెదేపా పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలల అంశంపై జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించేందుకు రమ్మంటే రాని ఆయన.. ఇప్పుడు కోటి సంతకాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు చేపట్టారని.. అక్కడ మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగించిన జగన్.. ప్రతిపక్షంలోనూ అదే విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఆ ఆటలు సాగవన్నారు. ఈ సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు పీలా గోవింద సత్యనారాయణ, మల్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# తిరుమలలో పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు

## ఏర్పాట్లను పరిశీలించిన ఛైర్మన్ నాయుడు

**తిరుమల, డిసెంబర్ 15 (నినాదం):**తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం అని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం అన్నారు. ఇటీవల రూ.9కోట్లు విరాళంగా ఆయన అందించారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో తితిదే గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించాం. మంగళవారం తితిదే పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి



నిర్ణయం ప్రకటిస్తాం అని బీఆర్ నాయుడు తెలిపారు. ఇదిలావుంటే బోర్డు సభ్యులు శాంతారాం, నరేష్ కుమార్‌లతో కలిసి తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-2ను పరిశీలించారు. ఈ సందర్భంగా లాకర్ల జారీ కేంద్రం, కళ్యాణకట్ట, అన్నప్రసాద విభాగాలను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. గత వైకుంఠ ఏకాదశి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, అయితే సాధారణ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ వేణుగోపాల్, డిప్యూటీ ఈవో (రిసెప్షన్) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు

## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

## అధికారులకు ఆదేశం

**తిరుమల, డిసెంబర్ 15 (నినాదం):** దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. అప్పలాయగుంట ఆలయం వద్ద భక్తులకు సమాచారం తెలిసేలా సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికాలయాలకు నియమించిన



ప్రత్యేక అధికారులు ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధిత అధికారుల తో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. తిరుమల తరహాలో తిరుచానూరు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని చెప్పారు. కర్ణాటకలోని బెలగావి లో ఆలయం నిర్మాణం, బీహార్ లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధార్మిక ప్రచురణలకు సంబంధించి ఇదివరకే ముద్రించిన పుస్తకాల పంపిణీ విషయంలో తగు సూచనలు చేసేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టీటీడీ ప్రచురణల్లో బాగా డిమాండ్ ఉన్న పుస్తకాలను పాఠకుల అభిరుచి మేరకు పునర్ ముద్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన జేఈవోకు సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ/ఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఏ/సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ సీఎఫ్ ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు అండ జగన్.. కార్పొరేట్‌లకు అండ చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 15 (నినాదం):** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏపీ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమ ర్యాలీలకు భారీ స్పందన లభించింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసిస్తూ అనంతపురంలో వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ నిర్వహించింది. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వైఎస్సార్ విగ్రహం దాకా ఈ ర్యాలీ జరిగింది. కోటి సంతకాల సేకరణ ప్రతులతో జరిగిన ఈ బైక్ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, అనంతపురం పార్లమెంటు పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు. బైక్ ర్యాలీకి జనం పోటెత్తారు.

**ప్రకాశం జిల్లా:** రాష్ట్రంలోని వెనకబడి ప్రాంతమైన పశ్చిమ ప్రకాశానికి కూటమి ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసిందని మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ మార్కాపురం ఇన్చార్జి అన్న రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మెడికల్ కాలేజీ మంజూరు చేసి, నిర్మాణం చేపడితే కడుపుమంటతో చంద్రబాబు ప్రైవేటీకరణ చేశారన్నారు. మార్కాపురం గిద్దలూరు, ఎర్రగొండపాలెం, కనిగిరి ప్రాంతాల నుంచి వైద్యం కోసం ప్రజలు నేటికీ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని, మెడికల్ కాలేజీ, జనరల్ ఆసుపత్రి ప్రభుత్వ నిర్వహణల ఉంటే పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మార్కాపురం నియోజకవర్గంలో 85 వేల మంది సంతకాలు చేశారని అన్నా రాంబాబు తెలిపారు.

**నంద్యాల జిల్లా:** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాల కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. వైఎస్సార్‌సీపీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ ర్యాలీలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని



రాంభూపాల్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి , కాటసాని రామిరెడ్డి , ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ,ఇషాక్ భాషా , డాక్టర్ దారా సుధీర్ పాల్గొన్నారు

**అన్నమయ్య జిల్లా:** జిల్లాలో కోటి సంతకాల సేకరణ సూపర్ సక్సెస్ అయ్యింది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాయచోటిలో నినాదాలు హెూరెత్తాయి. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలంటూ ప్రజానీకం కదం తొక్కింది. "పేదలకు అండ వైఎస్ జగన్. కార్పోరేట్‌లకు అండ చంద్రబాబు. సీఎం డౌన్.. డౌన్" అంటూ నినాదాలు చేశారు. చిత్తూరు - కర్నూలు జాతీయ రహదారిలో శివాలయం నుంచి నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా చంద్రబాబూ.. మీరు చేస్తోంది తప్పయ్యా..

## వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని

**కృష్ణా, డిసెంబర్ 15 (నినాదం):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తప్పయ్యా.. అంటూ కోటి మందికి పైగా ఏపీ ప్రజలు చంద్రబాబుకి బుద్ధి చెప్పారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని అంటున్నారు. మచిలీపట్నంలో సంతకాల ప్రతులను తరలించే కార్యక్రమాన్ని సోమవారం ఆయన జెండా ఊపి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. చంద్రబాబు సర్కార్ ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజాభిప్రాయాన్ని వైఎస్సార్‌సీపీ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. అంతకు మించే అనూహ్య స్పందన లభించింది. ఈ నేపథ్యంలో.. సంతక పత్రాలతో సోమవారం అన్ని జిల్లా కేంద్రాల్లో భారీగా ర్యాలీ నిర్వహించింది. జగన్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని.. కోటి సంతకాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని వైఎస్సార్‌సీపీ చెబుతోంది. మచిలీపట్నంలో ప్రతులను తరలించే కార్యక్రమాన్ని మాజీ మంత్రి పేర్ని నాని జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు.. వైఎస్సార్‌సీపీ ఆఫీస్ నుంచి వాహనంలో బాక్సులను స్వయంగా పేర్ని నాని, ఇతర నేతలతో కలిసి ఎక్కించారు. అక్కడి నుంచి కోనేరు సెంటర్ దాకా భారీ ర్యాలీ జరిగింది.

# చిలకలూరి పేట స్కూల్‌కు కంప్యూటర్లు

## సొంత ఖర్చులతో సమకూర్చిన డిప్యూటీ సీఎం

**గుంటూరు, డిసెంబర్ 15 (నినాదం):** పాఠశాల విద్య బలోపేతనాకి కృషి చేస్తున్నామని ఇటీవల డిప్యూటి సిఎం పవన్ ప్రకటించారు. పేరెంట్ మీటింగ్ సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన మాటను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సొంత నిధులతో చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు, అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందించారు. పవన్ తరఫున పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాఠశాల యాజమాన్యానికి కంప్యూటర్లు, పుస్తకాలను అందజేశారు. ఈ నెల 5న జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాఠశాలకు కంప్యూటర్లు, గ్రంథాలయానికి పుస్తకాలు ఇస్తానని పవన్ మాట ఇచ్చారు. పది రోజుల్లోనే ఆ మాటను నిలబెట్టుకున్నారు. దీనిపై విద్యార్థులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి స్వయంకృతం !

సంపాదకీయం

పంచాయితీ ఎన్నికల్లో బిజెపి చతికిల పడింది. వచ్చిన సీట్లను చూసి మురిసిపోతై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. కనీసం మూడో స్థానంలో ఉండాల్సిన సంఖ్యలో కూడా సర్పంచ్ పదవులను గెల్చుకోఏక పోయింది. ఈ క్రమంలో ఇక కాషాయ పార్టీ బలపడడం ఇప్పట్లో అసాధ్యమన్న భావన వస్తోంది. ప్రజలు మందలించినా, ప్రజలు ఛీత్కరించుకుంటున్నా..తెలంగాణ బిజెపిలో మార్పు కానరావడం లేదు. అధికార కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా పార్టీ ప్రస్థానం సాగుతోంది. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా చెప్పుకోదగ్గ రీతిలో రాష్ట్రానిక నిధులు విడుదల జరగడం లేదు. పనులు సాగడం లేదు. ఇది గత పుష్కరకాలంగా ఇలాగే సాగుతోంది. ఈ క్రమంలో ప్రజలు బిజెపిని ఎందుకు నమ్ముతారన్నది గమనించడం లేదు. పక్కన ఎపిలో బిజెపి నేతలు కేందరం నుంచి అనేక పనులు రాబట్టుకుంటున్నారు., ప్రాజెక్టులను సాధిస్తున్నారు. కానీ తెలంగాణలో కనీసం రోడ్లకు దిక్కులేదు. కంటోన్మెంట్ భూముఅల బదలాయింపుకు ఇప్పటికీ పేచీలు తప్పడం లేదు. రాష్ట్రం ఏదైనా కోరితే కొర్రీలు తప్ప మరోటి కానరావడం లేదు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఏడుగురు ఎంపిలు ఉన్నా లాభం కనిపించడం లేదు. అందుకేనేమో బిజెపి పని తీరుపై ఇటీవల ప్రధాని మోడీ గట్టిగానే హెచ్చరించారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు పార్టీకి ఉన్నా బలమైన పార్టీగా ఉంటూ.. రాష్ట్రానికి ఎంతో చేయవచ్చు. అలాగే ఓబిసి మోర్చా నేతగా మరో రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ కూడా ఉన్నారు. వీరంతా కాంగ్రెస్‌ను తిట్టిపోయడం తప్ప మరో పని పెట్టుకోలేదు. దీనికితోడు అంతర్గత కుమ్ములాటలు గతంలో ఎప్పుడూ లేనంతగా కనిపిస్తు న్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విమర్శలకే పరిమితం అవుతున్నారు. ప్రజలను అకకున చేర్చుకునే పనులేవీ కనిపించడం లేదు. దాదాపు ఐదేళ్ల క్రితం జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠానికి చేరువగా వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, అప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ అవతరించింది. ఆ తర్వాత బండి సంజయ్ నాయకత్వంలో మరింత దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో శాసనసభ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. ఎందుకు మార్చారో తెలియదు. కానీ అప్పటి నుంచి పార్టీ దూకుడు తగ్గింది. ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడిరది. అధికారంలోకి వస్తామనుకున్న బిజెపిని ప్రజలు పక్కన పెట్టారు. ఇప్పుడ సర్పంచ్ ఎన్నికల్లో కూడా గట్టిగా బుద్ధి చెప్పారు. రెండువిడతల్లో కలిపి స్వతంత్రులకు వచ్చిన స్థానాలు కూడా రాలేదు. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికలో డిపాజిట్ కోల్పోయారు. అయినా వారిలో పరివర్తన కానరావడం లేదు. ఆత్మపరిశీలన చేసుఓవడం లేదు. దీనికితోడు బండి, ఈటెల మధ్య అంతర్గత కుమ్ములాటలు రాజుకుంటున్నాయి. పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు మరొక కారణంగా పార్టీ అడుగులు ముందుకు పడడం లేదు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో వివిధ పార్టీలకు చెందిన బలమైన నాయకులను బీజేపీలో చేర్చుకున్నారు. దీంతో భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో శాసనసభకు ఎన్నికలు రావడం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించడం జరిగింది. దీంతో ఎందుకనో ప్రజలు బిజెపి పట్ల నమ్మకాన్ని కోల్పోయారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కయ్యారన్న వార్తలు బలంగా ప్రసారం కావడంతో బిజెపికి ఎదురుదెబ్బలు తప్పడం లేదు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బిజెపి స్వయంకృతాపరాధం తప్ప మరోటి కాదు.. ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి చెందిన బలమైన నాయకులను బీజేపీ కేంద్ర నాయకత్వం ఎన్నికల బరిలోకి దించింది. దీంతో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది స్థానాలను పార్టీ గెలుచు కోగలిగింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. నివురుగప్పిన నిప్పులా పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీశాయి. గ్రేటర్ హైదరాబాద్ లో పార్టీ మొదటి నుంచీ బలంగా ఉండేది. ఎమ్మెల్యే రాజాసింగ్ లాంటి వారు ఇదే విషయమై నిలదీస్తున్నా కేంద్ర నాయకత్వం పట్టించుకోలేదు. ఆయనను పార్టీలో కొనసాగించేందుకు ఎవ్వరు కూడా ప్రయత్నించలేదు. అందుకే బిజెపి బలం 8 నుంచి ఏడుకు పడిపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున లబ్ది పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయడంలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా కూడా పనిచేయడం లేదు. ప్రజా బలం ఉన్న నాయకులు పార్టీలో చేరినప్పటికీ పార్టీలో ఛరిష్మా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే బీసీ నాయకత్వం అంశం కూడా తెరపైకి వచ్చింది. పార్టీకి బీసీలే నాయకత్వం వహించాలన్న డిమాండ్ అంతర్గతంగా బలపడుతూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ కూడా బీజేపీ తన పట్టును ప్రదర్శించలేక పోయింది. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ పరిస్థితి అధ్వానంగా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పనితీరు పేలవంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రయత్నాలు జరిగిన దాఖలాలు లేవనడానికి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. తిరువనంతపురంలో గెలిచిన బిజెపి తెలంగాణలో మాత్రం చతికిల పడిరది. ఇందుకు పార్టీ నేతల లోపభూయిష్ట విధానాలే కారణంగా చూడాలి.

# జలమండలిలో 673 బిల్లు వసూలుదార్ల దీనగాథ!

### దశాబ్దాల సేవకు దక్కని భద్రత, కమిషన్ పద్ధతికి మార్చేందుకు ప్రయత్నం

హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (HMWS&SB) లో గత పదిహేను సంవత్సరాలుగా తమ సేవలను అందిస్తున్న ఆరు వందల డెబ్బై మూడు (673) మంది బిల్లు వసూలుదార్లు మరియు మీటరు రీడర్ల భవిష్యత్తు నేడు తీవ్ర సంక్షోభంలో పడింది. దశాబ్దన్నర పాటు జలమండలి కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించిన ఈ సిబ్బందికి నేటికీ సంస్థ నుండి సరైన ఉద్యోగ భద్రత లభించడం లేదు. ప్రభుత్వ ఉత్తర్వు (జీవో 60) ప్రకారం వీరంతా నెలకు పదిహేను వేల ఆరు వందల రూపాయల (రూ. 15,600) కనీస వేతనాన్ని పొందుతున్నారు. జలమండలిలో వివిధ విభాగాలలో మొత్తం ఐదు వేల మూడు వందల నలభై ఏడు (5,347) మంది ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ, ఈ 673 మంది బిల్లు వసూలుదార్లను మాత్రం ఆర్థిక విభాగం మరియు పట్టణాభివృద్ధి శాఖ (MAUD) యొక్క అధికారిక పత్రాలలో చూపకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యం వెనుక తమకు రావాల్సిన ప్రయోజనాలను, ఉద్యోగ భద్రతను దూరం చేయాలనే ఉద్దేశం దాగి ఉందని సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారిక నమోదుకు నిరాకరణ.. మంజూరైన స్థానాల సమస్య

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను నమోదు చేసి, నిర్ధారించడానికి ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ అనే సరికొత్త ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఈ పోర్టల్ ద్వారా సిబ్బంది వివరాలను నమోదు చేసుకుంటే ఉద్యోగ భద్రత లభిస్తుందనే ఆశతో, ఈ బిల్లు వసూలుదార్లు తమను కూడా పోర్టల్‌లో నమోదు చేయాలని జలమండలి అధికారులను పదేపదే కోరారు. అయితే, అధికారులు అందుకు నిరాకరిస్తూ, "మీ పోస్టులకు అధికారికంగా మంజూరైన స్థానాలు (సాంక్షన్ పోస్టులు) లేవు" అని మొక్కుబడి సమాధానం చెప్తున్నారు. నాలుగు వేల ఎనిమిదో నెల (04/08/2023) నాటికి జలమండలి మొత్తం మూడు వేల తొమ్మిది వందల తొంభై ఒక్క (3,991) మంది ఉద్యోగులకు మంజూరైన స్థానాలను తెచ్చుకున్నప్పటికీ, ఈ ప్రక్రియలో తమ బిల్లు వసూలుదార్ల పోస్టులను మాత్రం కావాలనే పట్టించుకోలేదని సిబ్బంది ఆరోపిస్తున్నారు.

### లెక్కల్లో వ్యత్యాసం. 683 మంది వివరాలపై ప్రశ్నలు

తాజాగా ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో మొత్తం నాలుగు వేల ఆరు వందల డెబ్బై నాలుగు (4,674) మంది ఉద్యోగులను నమోదు చేసినట్లు లెక్కలు చూపుతున్నాయి. అంటే, గతంలో మంజూరైన 3,991 మంది కంటే అదనంగా మరో 683 మంది సిబ్బందిని పోర్టల్‌లో చేర్చారు. ఈ లెక్క తేడా బిల్లు వసూలుదార్లలో తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. తమకు మంజూరైన స్థానాలు రానప్పుడు, ఈ అదనంగా చేర్చిన 683 మందికి మంజూరైన స్థానాలు ఎలా వచ్చాయి, వారు ఎప్పుడు విధుల్లో చేరారు, ఏ విధంగా వారిని ఎంపిక చేశారు అనే అంశాలపై జలమండలి అధికారులు పూర్తి పారదర్శకతతో కూడిన వివరణ ఇవ్వాలని 673 మంది ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీని వెనుక నియామకాల్లో ఏదైనా అవకతవకలు జరిగాయేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తమకు ఇచ్చేది కేవలం రూ. 15,600 మాత్రమే అయినా, తమ పేరు మీద సంస్థ తరఫున చెల్లిస్తున్న బిల్లులు మరియు ఇతర ఆర్థిక లావాదేవీల లెక్కలు వేరుగా ఉండటం, ఆ లెక్కలు బయటకు వస్తాయనే భయంతోనే తమను ఆర్థిక మరియు పట్టణాభివృద్ధి శాఖల నమోదులో చూపించడం లేదని కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### ఆందోళన ఫలితం.. కనీస వేతనం నుండి కమిషన్ పద్ధతికి మార్పు

తమను ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆరు వేల పదకొండవ నెల (06/11/2025) నుండి బిల్లు వసూలుదార్లు నిరంతరంగా పోరాటం చేస్తున్నారు. ఈ నిరసనలకు ప్రతిస్పందనగా, జలమండలి పాలకవర్గం అత్యంత దారుణమైన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉత్తర్వు (జీవో 60) ప్రకారం అమలు చేస్తున్న కనీస వేతనం పద్ధతి నుండి వీరిని తొలగించి, కేవలం 'కమిషన్ ఆధారితం' లేదా సేవల ఆధారంగా రుసుము చెల్లించే పద్ధతి కిందకు తీసుకువస్తున్నారు. ఈ మేరకు మూడు వేల పన్నెండవ నెల (03/12/2025) రోజున జలమండలి టెండర్లు కూడా పిలవడం జరిగింది. పదిహేను సంవత్సరాల స్థిరమైన సేవ తర్వాత, హఠాత్తుగా కనీస వేతనాన్ని తొలగించి, వారిని కేవలం కమిషన్ పద్ధతికి మార్చడం వారి ఆర్థిక భద్రతను పూర్తిగా దెబ్బతీస్తుంది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, దశాబ్దాల సేవను అందించిన ఈ బిల్లు వసూలుదార్లను ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేసి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్యాయమైన కమిషన్ పద్ధతికి మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నాయి

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**



# సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం

### సంగీతానికి, పాటకు ఎల్లలు లేవని నిరూపించిన స్వర మాంత్రికుడు

### 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్ బాబు



భారతీయ సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భారతీయ 14 భాషల్లో... 40వేలకు పైగా పాటలు పాడి, పాటకు ఎల్లలులేవని నిరూపించిన స్వర మాంత్రికుడు అని కొనియాడారు. తరాలు మారినా, ఆయన పాట నిత్యనూతనంగా ప్రతీ తెలుగు హృదయాన్ని తట్టి లేపుతూనే ఉంటుందన్నారు. 'ది మ్యూజిక్ గ్రూప్ హైదరాబాద్' ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడితో కలిసి సోమవారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సంగీత ప్రపంచంలో రారాజుగా... పాటల పల్లకిలో నెలరాజుగా... అమర గాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మనందరి గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. కేవలం గాయకుడిగా మాత్రమే కాదు... నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా మనల్ని అలరించారన్నారు. తెరపై కనిపించే నటులే పాడుతున్నారా అని అనిపించేలా పాడటం ఆయనకు మాత్రమే సాధ్యమయ్యిందన్నారు. ఆయన గొంతులో పలికిన ప్రతి పాటలో ఒక భావం, ఒక జీవం ఉండేదన్నారు. నూతన కళాకారులను ప్రోత్సహించడంలో, కొత్త సంగీత పోకడలను స్వాగతించడంలో ఎప్పుడూ ముందుండే వారన్నారు. ఈ రోజు మనం ప్రారంభించుకున్నది కేవలం విగ్రహం మాత్రమే కాదని, అది సంగీతానికి, నిబద్ధతకు, వినయానికి ప్రతీక అన్నారు. అపారమైన సంగీత సంపదను, ఆయన పాటించిన ఉన్నతమైన విలువలను అది మనకు నిరంతరం గుర్తు చేస్తుందన్నారు. కళలను ప్రోత్సహించేందుకు, కళాకారులను గౌరవించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ, రామచంద్రరావు, డా.కేఐ వరప్రసాద రెడ్డి, ఎస్పీ చరణ్, శుభలేఖ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నీకు నీవే దిక్కు

ఎవరికి ఎవరు ఈలోకంలో
ఎవరికి ఎరుక అన్న
సినీ కవి మాటలు
అక్షరసత్యాలు

నీకు నువ్వే దిక్కు అన్నది నిజం
నీ ఇజమే నిన్ను శాసిస్తుంది

నిరాశ నిస్పృహలు వద్దు
నీపైనీకు విశ్వాసమే హద్దు
నీలోధాగివున్న శక్తి యుక్తులే
నీజీవితానికి ముక్తి మార్గం

ఆత్మవిశ్వాసంతో
ఆశయాలు సాధించు
స్వశక్తి గా ఎదుగాలి
స్వావలంబన సాధించాలి

పరాధీనత వద్దు ప్రయత్నమే
నీపద్దు కావాలి లక్ష్యసాధనే
నీహద్దైతే అభివృద్ధి సొంతం
పలాయన వాదం వధులుకో
ప్రగతి శీలత ఎంచుకో

శ్రద్ధ పట్టుదల ఉన్నత
ఆశయాల సాధనకు
రాచబాట

పరనింద మానుకో
పరోపకారం పెంచుకో
ఆలోచన లేని పశు పక్షాదులు
తమకు తామే స్వయంగా
నిర్ణయించు కుంటాయి

జ్ఞాన సంపద ఉన్న
మానవుడు పరాధీనతకు
బానిసైభలహీనుడై
బతుకుతున్నాడు

సమస్యలను ధైర్యంగ
ఎదుర్కోవాలి
ఆత్మ విశ్వాసమే
నీ ఆయుదం

నీకృషియే ఉన్నతున్ని
చేస్తుంది
నిన్ను నీవు తెలుసుకో
జాగ్రత్తగా మసులుకో

మనసున్న మనిషిగా
ఎదుగు
నీశశక్తి యుక్తియేనిన్ను
విజేతగా నిలుపుతుంది

ఎవరో వస్తారని ఏదో చేస్తారని
ఎదిరి చూసి మోసపోకు
ధృఢ సంకల్పంతో సాగిపో
స్వయం ప్రకాశితమై వెలిగిపో

నేదునూరి కనకయ్య
రిటైర్డ్ ఎకనామిక్స్ లెక్చరర్



# సామాన్యులకు దడ పుట్టిస్తున్న గుండె జబ్బులు

అసలే చలి కాలం రాష్ట్రం లో చలి పంజా విసురుతుంది ఇటీవల కాలంలో ఏ నోట విన్నా గుండె పోటు తో మరణించినట్లు నిత్యం పత్రికలలో వార్తలు వస్తున్నాయి. చిన్న తనం లోనే గుండె పోటు కి గురి అయి మరణించే వారి సంఖ్య అధికంగా వుంటుంది.పట్టుమని 20 యేళ్లు నిండనీ వారు కూడా మృత్యువు గుండె పోటు రూపం లో కబలిస్తో వుంది.నిత్యం వ్యాయామం,యోగ చేస్తూ,ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ,మితా ఆహారం తీసుకుని,డిప్రెషన్ కి దూరం గా వున్న గుండె పోటు తప్పడం లేదని సర్వేలు వెల్లడిస్తున్నాయి.రాబోయే రోజులలో మన దేశం లో గుండె పోటు మరణాలు అధికంగా ఉంటాయి అని సాక్షాత్తు ఆరోగ్య నిపుణులు అంటున్నారు హృదయ దినోత్సవం ను ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు వరల్డ్ హార్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తాయి. గుండెపోటు, గుండెజబ్బులను నివారించడానికి 1946లో జెనీవాలో వరల్డ్ హార్ట్ ఫౌండేషన్ సంస్థ ఏర్పాటయ్యింది. 2000 సంవత్సరం నుండి ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ నెల ఆఖరి ఆదివారం నిర్వహించబడిన ప్రపంచ హృదయ దినోత్సవం 2011 సంవత్సరం నుండి సెప్టెంబర్ 29వ తేదీన నిర్వహించబడుతుంది.

గుండెజబ్బు అనేది నేడు సమాజం ఎదుర్కొంటున్న అతి పెద్ద అనారోగ్య సమస్య. గతంలో కేవలం వృద్ధులకు మాత్రమే వచ్చే గుండెజబ్బులు నేడు యుక్తవయస్కుల్లో కూడా రావడం ఆందోళనకర పరిణామం. అత్యంత ఆధునిక వైద్య సదుపాయాలు ఉన్నప్పట్టికీ ఎక్కువమంది మరణిస్తున్నది గుండె జబ్బుతోనే.

ప్రపంచవ్యాప్తంగా సగటున సంవత్సరానికి ఒక కోటీ డెబ్భైఐదులక్షల మంది అంటే 39 శాతం మరణాలు సంభవిస్తున్నవి అని చెప్పవచ్చు. గుండె జబ్బులతోనే.

ఈసంఖ్యను 2030 వరకు 25 శాతం తగ్గించడం లక్ష్యంగా ప్రపంచ హృదయ సంస్థ కృషిచేస్తున్నది.

గుండెవ్యాధికి అనారోగ్య సమస్యలు, వైద్యపరమైన కారణాల కన్నా సామాజిక, మానసిక సమస్యలు ప్రధాన కారణం. ఒత్తిడికి లోనవడం, మానసిక పరంగా డిప్రెషన్ కు లోను కావడం, చిన్న సమస్యలను పెద్దగా తీసుకోవడం, ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, శాఖాహారం తగ్గించి మాంసాహారం ఎక్కువగా తినడం, ఉప్పు, కారం, మసాలాలు,నూనెలు అధికంగా తినడం, బాల్యం నుండే జంక్ ఫుడ్ కు అలవాటు పడటం వంటి కారణాల వల్ల నేడు గుండె జబ్బులు అధికంగా రావడానికి కారణం అవుతున్నాయనీ డాక్టర్స్ అంటూ వున్నారు.తలిదండ్రులు పిల్లల ఆటలు, వినోదానికీ సరిగా సమయం కేటాయించలేక , మొబైళ్ళు, కంప్యూటర్ వంటి డిజిటల్ ఉపకరణాలతో కాలక్షేపం చేయిస్తున్నారు. ఇక స్కూళ్లలో ఆటస్థలాలే లేకుండా, ఆటల్లేకుండా బాల్యంనుండి యవ్వనంలోకి అడుగిడుతూ యుక్తవయసుకొచ్చేసరికి శరీరం, కండరాలకు తగినంత శక్తి లేకపోవడంతో 20-25 ఏళ్లకే మధుమేహం, హైబీపీల బారిన పడుతున్నారు.

వ్యాహ్యాళికీ, వాకింగ్‌కీ వసతుల్లేని పార్కులూ, ఆటస్థలం లేని స్కూళ్లు. ఆడించని పాఠశాలలు ఇవన్నీ అనారోగ్యానికి హేతువులు.

నేటి బాలలు రేపటి భావి భారత పౌరులకు' బదులుగా 'నేటి బాలలే రేపటి రోగులుగా' తయారవుతున్నారు.

దానికి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.బాల్యం నుండే విద్యార్థులకు ఆహారము, వ్యాయామము,విలువలతో కూడిన విద్య, ఒత్తిడి లేని విద్యపై అవగాహనను ఏర్పరచాలి.

ఏ వయసు వారైనా వాకింగ్, యోగ, ప్రాణాయామము,ధ్యానము, వ్యాయామం చేయడం, మానసిక ఉల్లాసం కలిగించే సంగీతము, కళలు, పుస్తకాలు చదవడం వంటివి అలవర్చుకోవాలి. ఇవన్నీ సమస్యలో సమగ్ర భాగం. మన ఆరోగ్యానికి మంచి ఆహారమేమిటో మనందరికీ తెలుసు. సరదా, కాలక్షేపాలకోసం మనతోపాటు పిల్లలకు సైతం జంక్‌ఫుడ్ తినిపిస్తున్నాం. కూల్‌డ్రింక్‌లతో జరిగే నష్టం తెలిసీ ప్రసార మాధ్యమాలమోజులో తాగిస్తున్నాం. బాల్యంలోనే వికృత రుచులకు అల్వాటు అనేకంటే బానిసలై ప్రకృతి రుచులను మరచిపోతున్నారు. వయసుతోపాటే రోగాల తాకిడీ పెరుగుతున్నది.

మాంసాహారాన్ని త్యజిస్తే గొప్ప వ్యత్యాసం తెలుస్తుంది.

మాంసాహారులకంటే శాఖాహారులు తక్కువ బరువుతో ఉంటారు. శాఖాహారుల్లో గుండెవ్యాధుల ప్రమాదం 40% తక్కువగానుండటంవల్ల మరో ఏడేళ్ళపాటు ఆదనంగానూ, ఆరోగ్యంగానూ జీవిస్తారు.

వ్యాయామ అవసరమెంతో తెలుసు. వ్యక్తులతోపాటు వ్యవస్థాపరమైన మార్పులు అవసరం.

★యోగ, శారీరక వ్యాయామాలకు ప్రాధాన్యత ఇవ్వాలి★

ఈమధ్య కాలాల్లో 'యోగా'ను పెద్దఎత్తున ప్రోత్సాహించారు. ప్రభుత్వాలనుండి, సమాజంనుండీ విధానపరమైన ప్రోత్సాహం ఉంటున్నంది.ఉదయాన్నే లేచి సూర్యకిరణాలు చూస్తూ కొంత వ్యాయామం చెయడం శరీరానికి, మనసుకి కనీసావసరం. యోగ-ధ్యానము ప్రాణాయామము వంటివాటిని మత విశ్వాసానికి సంబంధించిందని కొందరు భావించడం వారి సంకుచిత మనస్తత్వం తెలియజేస్తుంది. నిజానికి యోగా కాణీ ఖర్చులేని సంపూర్ణ ఆరోగ్య జీవన విధానం. వయసుతో నిమిత్తంలేకుండా శరీరం కండరాలు అనుమతించినంతరకు ఆసనాలు వేయవచ్చు.

ఇక ధ్యానం శ్వాసపై ధ్యాసను నిలిపే ప్రక్రియ.

యోగా ధ్యానాలతో కండలు పెరగకపోయినా శారీరక ధృడత్వం, మానసిక స్థిరత్వం పెరుగుతాయి. ప్రపంచ యోగా దినోత్సవం జూన్ 21 తేదీన నిర్వహించుకోవడం యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవడానికి అన్ని దేశాలనుండి పెద్ద మద్దతు వచ్చింది.

★ధూమపానం,మద్యపానాలు త్యజించాలి★

ధూమ పానం, మద్యపానాలు వల్ల కూడా చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు వీటితో సంక్రమించే కేన్సర్, మధుమేహం, పక్షవాతం గుండెజబ్బుకు ఆదనపు మద్దతుని స్తాయి. ఈఅలవాట్లను విసర్జించడానికి కావలసింది మానసిక స్థైర్యం.

సాంప్రదాయిక అలవాట్లు, ఆహారవిధానాలకు దూరమై తిరోగమన పద్ధతులకు చేరువయ్యాం.

★ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం★

కావున ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకుని మానసికంగా శారీరకంగా సామాజికంగా దూరంగా ఉండి సరైన ఆహార నియమాలు పాటిస్తూ యోగా ప్రాణాయామము వ్యాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవన విధానంతో గుండెజబ్బులను దరిచేరనీయకుండా చూసుకోవచ్చు. ప్రతి ఒక్క పౌరుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ హృదయం పదిల పరుచుకొని గుండెపోటు ముప్పు నుంచి తమను తాము రక్షించుకుంటారని ఆశిద్దాం.

**కామిడి సతీష్ రెడ్డీ,**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు**
**9848445134**

# ఉత్తరాదిలో పెరిగిన చలి

### ఢిల్లీలో పొగమంచుతో విమానాల ఆలస్యం

న్యూఢిల్లీ, నినాదం:

ఉత్తర భారతదేశాన్ని చలి గడ గడలాడిస్తుంది. రాజధాని ఢల్లీని పొగమంచు కప్పేసింది. దీంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఢల్లీ సహా పంజాబ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోవడంతో విపరీతమైన పొంగ మంచు కమ్ముకోవడంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఉదయం పూట హైవే పై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని. దీంతో వాహనదారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఢల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో పొగమంచి విపరీతంగా కమ్మేసింది. దీంతో విమాన, రైలు రాకపోకలపై ప్రభావం పడిరది. ఈ నేపథ్యంలోనే ఢల్లీ ఎయిర్‌పోర్ట్ ఒకేసారి 100 కు పైగా విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాదు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సమాచారం. మరోవైపు పొగమంచు కారణంగా సుమారు వంద రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఢల్లీలో పొగమంచు పరిస్థిసి నేపథ్యంలో ఢల్లీ ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు కీలక సూచన జారీ చేసింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానాల స్టేటస్ చెక్ చేసుకోవాలని తెలిపింది. ఎయిర్‌లైన్ సిబ్బంది వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, ఢల్లీ విమానాశ్రయ అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపింది.

# ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు

### విశ్రాంతి వేళ ప్రత్యేక పూజలపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ, నినాదం:

ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది బృందావన్‌లో గల బాంకీ బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం

కళ్లు పొడిబారుతూ ఇబ్బందులు

# పడుతున్నారా..?



**ఒకప్పుడు ప్రజలు రోజూ శారీరక శ్రమ అధికంగా చేసేవారు. కానీ ఇప్పుడు చాలా మంది కంప్యూటర్ల ఎదుట గంటల తరబడి కూర్చుని పనిచేస్తున్నారు. అలాగే స్మార్ట్ ఫోన్లు, టీవీల వాడకం పెరిగింది. దీంతో కళ్లపై ప్రభావం పడుతోంది. ఫలితంగా కళ్లు పొడిబారడం, ఎర్రగా మారి దురద పెట్టడం, కళ్లలో మంటలు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. అలాగే పోషకాహార లోపం కూడా చాలా మందిలో ఉంటోంది. దీని కారణంగా కంటి చూపు కూడా మందగిస్తోంది. దీంతో చిన్నారులు ఆ వయస్సు నుంచే కళ్లద్దాలను వాడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే కళ్లు పొడిబారడం అంటే కళ్లలో ఉండే తేమ తగ్గిపోవడం అని చెప్పవచ్చు. మన కళ్లను ఎప్పుడూ తేమగా ఉంచేందుకు గాను కళ్లలో కొన్ని ద్రవాలు ఎల్లప్పుడూ స్రవించబడుతూ ఉంటాయి. అందుకనే కళ్లపై భారం పడకుండా ఉంటుంది.**

**ఇతర సమస్యలు కూడా..**

అయితే డిజిటల్ తెరలను అధికంగా చూడడం వల్ల సాధారణంగా కళ్లను ఎక్కువ సేపు తెరిచి ఉంచుతారు. దీంతో కళ్లలో ఉండే ద్రవాలు త్వరగా తగ్గుతాయి. ఈ కారణంగా కళ్లుపొడిబారతాయి. అనంతరం కళ్లు ఎర్రగా మారి దురదలు పెడ తాయి. అయితే కళ్లు పొడిబారేందుకు కేవలం డిజిటల్ తెరలు మాత్రమే కాకుండా పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. కళ్లకు సరైన రక్షణ లేకపోవడం, దుమ్ము, ధూళిలో ఎక్కువగా గడపడం వంటి కారణాల వల్ల కూడా కళ్లు పొడిగా మారు తాయి. అయితే కళ్లు పొడిబారే వారిలో కేవలం కళ్లు ఎర్రగా మారడం, దురద పెట్టడం మాత్రమే కాకుండా పలు ఇతర లక్షణాలు కూడా కనిపిస్తాయి. కొందరికి కళ్లు పొడిబారితే తల నొప్పి వస్తుంది. అలాగే కళ్లలో కూడా నొప్పిగా ఉంటుంది. కొందరికి కళ్లు మంటగా అనిపిస్తాయి. మసకగా కూడా కనిపి స్తాయి. అలాగే ఆందోళనగా కూడా ఉంటుంది. ఈ క్రమంలో కొన్ని జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. అలాగే కళ్లు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటాయి.

**ఆహారాలు..**

కళ్లు పొడిబారిపోయి చాలా ఇబ్బందిగా ఉంటే కళ్లపై ఆవిరి పట్టడం ద్వారా పొడిబారిన కళ్లు మళ్లీ సాధారణం అవు తాయి. దీంతో కళ్లలో ఉండే ఎరుపుదనం, దురదలు కూడా తగ్గుతాయి. అలాగే గోరు వెచ్చని నీళ్లను వాటర్ బ్యాగ్‌లో పోసి ఆ బ్యాగ్‌ను కళ్లపై ఉంచి మసాజ్ చేసినట్లు రాయాలి. దీంతో కూడా కళ్లు పొడిబారడం తగ్గుతుంది. అదేవిధంగా అవిసె గింజలు, సోయాబీన్, చియా విత్తనాలు, చేపలు, వాల్ నట్స్, కోడిగుడ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కనుక వీటిని తరచూ తింటుంటే కంటి సమస్యలు తగ్గు తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఇక కంప్యూటర్ల ఎదుట ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారు 20-20-20 రూల్‌ను పాటించాలి. అంటే.. 20 నిమిషాలకు ఒకసారి 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉండే వస్తువు లను చూడాలి. దీంతో కళ్లపై భారం పడకుండా అడ్డుకో వచ్చు. కళ్లు పొడిబారకుండా ఉంటాయి.

**ఇలా చేయకూడదు..**

ప్రస్తుతం చాలా మంది స్మార్ట్ ఫోన్లను అధికంగా ఉపయోగి స్తున్నారు. అలాగే టీవీల్లో గంటల తరబడి ఓటీటీలను చూ స్తూ అదే ప్రపంచంలో మునిగి తేలుతున్నారు. వాస్తవానికి ఇలా గంటల తరబడి డిజిటల్ తెరలను చూడడం కళ్లకు అసలు మంచిది కాదు. దీని వల్ల కళ్లలో ఉండే తేమ చాలా వరకు తగ్గిపోతుంది. ఫలితంగా కళ్లు పొడిబారడం ఎక్కు వవుతుంది. అప్పుడది మరింత ఎక్కువ సమస్యను సృష్టి స్తుంది. ఇది దీర్ఘకాలంలో కళ్లపై తీవ్ర ప్రభావం చూపి స్తుంది. కళ్ల పొరలు దెబ్బ తినేందుకు అవకాశాలు ఉంటా యి. కనుక వైద్యులు ఫోన్లు, కంప్యూటర్లు, టీవీలను ఎక్కువ సేపు చూడవద్దని చెబుతారు. అయితే ఇవి లేకుండా ఉండా లంటే ప్రస్తుతం అసాధ్యమనే చెప్పవచ్చు. కానీ వీలైనంత వరకు వీటికి దూరంగా ఉండే ప్రయత్నం చేయాలి. దీని వల్ల కళ్లు పొడిబారకుండా సురక్షితంగా ఉండవచ్చు. కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## ఆలూ కీమా

**కావలసిన పదార్థాలు...**

మటన్ కీమా: అర కిలో, ఆలు గడ్డలు: రెండు(పెద్దవి), నూనె: రెండు టేబుల్ స్పూన్లు, ఎండు మిర్చి: ఎనిమిది, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి, టమాట: రెండు, గడ్డపెరుగు: పావుకప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్: ఒక టేబుల్ స్పూన్, మిరియాల పొడి: అర టీస్పూన్, పసుపు: పావు టీస్పూన్, ధనియాల పొడి: ఒకటిన్నర టీస్పూన్, గరం మసాల: ఒక టీస్పూన్, వేయించిన జీలకర్ర పొడి: అర టీస్పూన్, యాలకులు: రెండు, దాల్చిన చెక్క: చిన్న ముక్క, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం...** కడాయిలో నూనె వేడయ్యాక ఎండు మిర్చి వేయించాలి. వేగిన మిర్చిని పక్కన పెట్టి, అదే నూనెలో దాల్చిన చెక్క, యాలకులు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ వేయించుకోవాలి. దోరగా వేగాక అల్లం వెల్లుల్లి పేస్ట్, మటన్ కీమా, ధనియాల పొడి, మిరియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, పసుపు వేసి పది నిమిషాల పాటు సన్నని మంటపై ఉడికించాలి. టమాట ముక్కలు, పెరుగు, చిన్నగా తుంచిన వేయించిన ఎండు మిర్చి వేసి తగినన్ని నీళ్లు పోసి మూతపెట్టి నలభై నిమిషాలపాటు సన్నని మంటపై ఉడికించాలి. నూనె పైకి తేలాక తొక్కతీసిన ఆలుగడ్డ ముక్కలు, తగినంత ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు వేసి మరిన్ని నీళ్లుపోసి మరో పావుగంటపాటు ఉడికించాలి. చివరగా కొత్తిమీర తురుము వేసి దించుకుంటే నోరూరించే ఆలూ కీమా సిద్ధం.

# గ్రీన్ టీ మంచిదే..

అవని

### మోతాదుకు మించి అతిగా తాగితే మాత్రం ఈ దుష్పరిణామాలు కలుగుతాయి..

గ్రీన్ టీని సేవించడం వల్ల ఎన్నో ఆరోగ్య కరమైన ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంగా ఉండేందుకు గాను గ్రీన్ టీని రోజూ తాగుతున్నారు. గ్రీన్ టీని రోజూ తాగితే శరీర మెటబాలిజం పెరుగు తుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు, కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గు తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గ్రీన్ టీని తాగితే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. నీరసం, అలసట తగ్గుతాయి. ఇలా ఎన్నో ప్రయోజనాలు ఈ టీ వల్ల మనకు కలుగుతాయి. అయితే గ్రీన్ టీ ఆరోగ్యకరమే అయినప్పటికీ దీన్ని మోతాదులోనే తాగాలని, అతిగా తాగితే పలు దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**రక్తహీనత వచ్చే చాన్స్..**

గ్రీన్ టీని అధికంగా సేవిస్తే అందులో ఉండే సమ్మేళనాల కారణంగా మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకోలేదు. దీని కారణంగా ఐరన్ లోపం ఏర్పడుతుంది. ఫలితంగా రక్తహీనత వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక గ్రీన్ టీని అతిగా తాగకూడదు. ముఖ్యంగా భోజనం చేసిన వెంటనే అసలు తాగకూడదు. కనీసం 2 గంటల విరామం ఇచ్చి ఆ తరువాతే గ్రీన్ టీని సేవించాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ శోషణకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా ఉంటుంది. అలాగే ఈ టీని అతిగా తాగితే గుండె అసాధారణ రీతిలో కొట్టుకుంటుంది. గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. దీని వల్ల గుండెకు ప్రమాదం ఏర్పడుతుంది. కనుక ఈ టీని మోతాదుకు మించి తాగకూడదు.

**ఆమ్లత్వం పెరిగి..**

గ్రీన్ టీలో కెఫీన్ ఎక్కువగానే ఉంటుంది. కాఫీ, టీ లకన్నా కెఫీన్ ఇందులో కాస్త తక్కువగానే ఉన్నప్పటికీ గ్రీన్ టీని అతిగా సేవిస్తే శరీరంలో కెఫీన్ అధికంగా చేరే ప్రమాదం ఉంటుంది. ఇది శరీరంలో అధికంగా చేరితే శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది. దీని వల్ల కడుపు నొప్పి, కడుపులో మంట, ఇతర జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాగే బీపీ పెరిగే ప్రమాదం కూడా ఉంటుంది. ఇక గ్రీన్ టీని మోతాదులో తాగితే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. కానీ మోతాదుకు మించి తాగితే తలనొప్పి ఇంకా ఎక్కువవుతుంది. కనుక తలనొప్పి ఉన్నవారు గ్రీన్ టీని సేవిస్తుంటే ఆ విషయాన్ని గుర్తుంచుకోవాల్సి ఉంటుంది.



**జీర్ణ వ్యవస్థకు..**

ఇక గ్రీన్ టీని మోతాదుకు మించి తాగితే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. జీర్ణవ్యవస్థలో గ్యాస్ ఉత్పత్తి పెరుగుతుంది. ఆహారం తినలేకపోతారు. ఆకలి అసలు ఉండదు. అలాగే కళ్లపై కూడా ఒత్తిడి పడుతుంది. గ్రీన్ టీని అధికంగా తాగితే కొందరికి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. దీని వల్ల ముఖం, నాలుక, గొంతు, పెదవులు వంటి భాగాల్లో దురదగా ఉంటుంది. కొందరికి చర్మంపై దురదతోపాటు దద్దుర్లు కూడా వస్తాయి. కనుక గ్రీన్ టీని రోజూ మోతాదులోనే తాగాల్సి ఉంటుంది. రోజుకు 2 కప్పుల వరకు ఈ టీని సేవించవచ్చు. అంతకు మించి తాగకూడదు.

# అసలు జుట్టు ఎందుకు రాలిపోతుంది..?

ప్రస్తుతం చాలా మంది జుట్టు రాలే సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. చిన్నా పెద్ద, ఆడ మగ అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి జుట్టు రాలే సమస్య వస్తోంది. పురుషుల్లో అయితే జుట్టు రాలడం మరీ తీవ్రతరం అయి బట్టతల కూడా వస్తోంది. అయితే జుట్టు రాలేందుకు అనేక కారా ణాలు ఉంటాయి. సరైన కారణాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా వ్యవహరిస్తే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. జుట్టు రాలేందుకు అసలు కారణం ఏమిటో ముందుగా గుర్తిస్తే ఆ సమస్య తగ్గేందుకు అంత ఎక్కువగా అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ఇలా కారణాన్ని వెతికి పలు చిట్కాలను పాటిస్తే అన్ని రకాల జుట్టు సమస్యలను తగ్గించుకునే అవకాశాలు ఉంటాయి.

**జుట్టు రాలేందుకు కారణాలు..**

జుట్టు రాలేందుకు ప్రధాన కారణాల్లో ఒకటి మరీ చల్లని లేదా మరీ వేడిగా ఉంటే నీటిని వాడడం. దీని వల్ల జుట్టుపై తీవ్ర ప్రభావం పడుతుంది. జుట్టు బలహీనంగా మారి త్వరగా రాలిపోతుంది. కనుక స్నానం చేసేందుకు ఎల్లప్పుడూ గోరు వెచ్చని నీటిని వాడడం మంచిది. అలాగే హెల్మెట్స్ ను ఎక్కువ సేపు పెట్టుకొని ప్రయాణం చేయడం వల్ల తలలో చెమట ఎక్కువగా పట్టి కురుల మూలాలు బలహీన పడేలా చేస్తుంది. అందు వల్లనే అతి చిన్న వయస్సులో ఉన్నవారిలో కూడా జుట్టు రాలడం కనిపిస్తుంటుంది. ఇక తల దువ్వేటప్పుడు ముందుగా పెద్ద పళ్లు ఉన్న దువ్వెనలతో చిక్కుముడులు వదిలించి, ఆ తర్వాతే వేరే దువ్వెనతో మృదువుగా దువ్వుకోవాలి. లేదంటే చిక్కుముడులతో లాగడం వల్ల వెంట్రుకలు తెగిపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే తలస్నానం చేసినప్పుడు కురులను బాగా తడి ఆరనిచ్చి తలదువ్వాలి. చాలామంది తల తడిగా ఉన్నప్పుడే తలదువ్వుతుంటారు.. అయితే అలా చేయడం మంచి పద్ధతి కాదు. దాని వల్ల ఎక్కువగా జుట్టు రాలే సమస్య ఏర్పడుతుంది.

**వీటి వల్ల కూడా సమస్యే..**

జుట్టు చెదిరిపోకుండా హెయిర్ బ్యాండ్లు రక్షిస్తాయి కానీ కురులను గట్టిగా బ్యాండ్లు, క్లిప్పులతో బంధించడం వల్ల మధ్యలో తెగిపోయే ప్రమాదం ఉంటుంది. జుట్టు మరీ పలుచగా ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుం టుంది. కాబట్టి హెయిర్ బ్యాండ్లు, హెయిర్ క్లిప్పులను ఎక్కువ వాడకపోవడమే మంచిది. ఇక నీటి కాఠిన్యత వల్ల కూడా జుట్టు రాలిపోతుంది. కనుక మీరు వాడే నీరు సాఫ్ట్‌గా ఉందో లేదో చెక్ చేయడం మంచిది. అలాగే పౌష్టి కాహారం తీసుకోకపోవడం వల్ల కూడా జుట్టు రాలిపో తుంది. కొందరిలో థైరాయిడ్ సమస్య మరీ తీవ్రంగా ఉంటే జుట్టు రాలిపోతుంది. ఇక చాలా మందికి ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. కనుక జుట్టు సులభంగా రాలిపోతుంది. ఇలా జుట్టు రాలిపోయేందుకు పలు కారణాలు ఉంటాయని చెప్పవచ్చు.

**ఈ చిట్కాలను పాటించండి..**

అయితే జుట్టు రాలిపోయే సమస్య ఉన్నవారు పలు చిట్కాలను పాటిస్తుంటే ఎంతో మేలు జరుగుతుంది. నారింజ పండ్ల రసం, నీరు, ఒక టేబుల్ స్పూన్ తేనె, కొన్ని చందనపు నూనె చుక్కలను కలిపి మిశ్రమంగా చేసి దీన్ని మీ జుట్టుకు రాయండి. కాసేపు అయ్యాక తలస్నానం చేయండి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. అదే



విధంగా కోడిగుడ్డును బాగా బీట్ చేసిన తరువాత టేబుల్‌స్పూన్ పాలతో బాగా కలిపి జుట్టుకు పట్టించండి. తరువాత కాసేపు ఆగి స్నానం చేయండి. జుట్టు రాలడాన్ని తగ్గించేందుకు ఈ చిట్కా కూడా బాగానే పనిచేస్తుంది. అలాగే బాగా మగ్గిన అరటికాయను నలిపి గుజ్జుగా చేసి అందులో కొన్ని చుక్కల ఆల్మండ్ నూనె కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టిస్తూ మసాజ్ చేసుకోండి. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. అలాగే నిమ్మకాయ గింజలను నల్లటి మిరియాలను తీసుకుని తగినంత నీరు కలిపి బాగా మెత్తగా దంచాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా కనీసం వారం పాటు రెగ్యులర్‌గా తలకి పట్టిస్తే జుట్టు రాలడం తగ్గుతుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

మార్కెట్




బీఎస్ఎన్ఎల్

## బడ్జెట్ ఫ్రెండ్లీ రీచార్జ్ ప్లాన్..

**రూ.997తో ఏకంగా 150 రోజుల వ్యాలిడిటీ..!**

ప్రైవేట్ టెలికామ్ కంపెనీలు మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచుతున్న తరుణంలో ప్రభుత్వ రంగ టెలికామ్ దిగ్గజం బీఎస్ఎన్ఎల్ బడ్జెట్ ఫ్రెండ్లీ ప్లాన్ తీసుకొచ్చింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న చవకైన, దీర్ఘకాలిక ప్లాన్లలో ఒకటిగా నిలుస్తున్న రూ.997 ప్రీపెయిడ్ ప్లాన్‌తో వినియోగదారులకు భారీ ఊరట కల్పిస్తోంది. రూ.997 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే ఏకంగా 150 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అంటే దాదాపు ఐదు నెలలపాటు మళ్లీ రీఛార్జ్ గురించి ఆలోచించాల్సిన అవసరం ఉండదు. ఈ ప్లాన్ కింద రోజుకు 2జీబీ హై-స్పీడ్ డేటాతోపాటు, దేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు. అలాగే రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా ఉచితంగా లభిస్తాయి. రోజువారీ 2 జీబీ డేటా పరిమితి ముగిసిన తర్వాత బీఎస్ఎన్ఎల్ నిబంధనల ప్రకారం ఇంటర్నెట్ వేగం తగ్గుతుంది. ప్రస్తుతం ప్రైవేట్ టెలికామ్ ఆపరేటర్లు 28 నుంచి 84 రోజుల వ్యాలిడిటీతో ప్లాన్‌లను అందిస్తున్నాయి. ఎక్కువ కాలం వ్యాలిడిటీ కావాలంటే వినియోగదారులు అధిక మొత్తం చెల్లించాల్సి వస్తోంది. ఈ బీఎస్ఎన్ఎల్ రూ.997 ప్లాన్‌ను రోజువారీగా లెక్కిస్తే కేవలం రూ.6.64 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇది దీర్ఘకాలిక ప్లాన్లలో అత్యంత చవకైన వాటిలో ఒకటిగా చెప్పవచ్చు. తరచుగా రీఛార్జ్ చేయడం ఇష్టంలేని వాళ్లు, తమ నంబర్‌ను తక్కువ ఖర్చుతో యాక్టివ్‌గా ఉంచుకోవాలనుకునే విద్యార్థులు, సీనియర్ సిటిజన్‌లు, గ్రామీణ ప్రాంతాల వినియోగదారులకు ఈ ప్లాన్ ఎంతో అనుకూలంగా ఉంటుంది.

# మెరుగైన టోకు ధరల సూచీ...

### ప్రభుత్వ గణాంకాలు..!



టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం మెరుగైంది. నవంబర్‌లో 0.32శాతం పెరిగింది. అంతకు ముందు నెల అక్టోబర్‌లో -1.21శాతానికి తగ్గిన విషయం తెలిసిందే. గతేడాది నవంబర్‌లో ఈ రేటు 2.16శాతంగా నమోదైంది. నెలవారీ ప్రాతిపదికన పప్పులు, కూరగాయల వంటి ఆహార పదార్థాల ధరలు పెరగడంతో టోకు ద్రవ్యోల్బణంలో కొంత మెరుగైంది. నవంబర్ 2025లో ద్రవ్యోల్బణం ప్రతికూల స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం ఆహార పదార్థాలు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, ప్రాథమిక లోహాల నిర్మాణం, విద్యుత్ ధరలు తగ్గడమే అని పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. టోకు ధరల సూచీ (%భౌ×%) టోకు స్థాయిలో వస్తువుల ధరల్లో సగటు మార్పును సూచిస్తుంది. నవంబర్‌లో ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 4.16 శాతంగా ఉండగా.. అక్టోబర్‌లో ఇది 8.31 శాతంగా ఉంది. నవంబర్‌లో కూరగాయలలో ద్రవ్యోల్బణం 20.23 శాతంగా ఉండగా.. అక్టోబర్‌లో ఇది 34.97 శాతంగా ఉంది. నవంబర్‌లో పప్పుధాన్యాల్లో ద్రవ్యోల్బణం 15.21 శాతంగా ఉండగా.. బంగాళదుంప, ఉల్లిపాయల్లో వరుసగా 36.14 శాతం, 64.70 శాతంగా నమోదైంది. తయారీ ఉత్పత్తుల విషయంలో అక్టోబర్‌లో 1.54 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం నవంబర్‌లో 1.33 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ ధరలు అక్టోబర్‌లో 2.55 శాతంతో పోలిస్తే, 2.27 శాతం ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదైంది. గత వారం విడుదలైన గణాంకాల ప్రకారం.. పెరుగుతున్న ఆహార ధరల కారణంగా నవంబర్‌లో సీపీఐ రికార్డు కనిష్ట స్థాయి 0.25 శాతం నుంచి స్వల్పంగా పెరిగి 0.71 శాతానికి చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పాలసీ వడ్డీ రేట్లను 1.25 శాతం పాయింట్లు తగ్గించింది. ఈ నెల ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణ అంచనాను అంతకుముందు 2.6 శాతం నుంచి 2 శాతానికి తగ్గించింది. ఎందుకంటే ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం వేగంగా తగ్గుతూనే ఉంది. రిజర్వ్ బ్యాంక్ ప్రధానంగా రిటైల్ ద్రవ్యోల్బణాన్ని పర్యవేక్షించడం ద్వారా వడ్డీ రేట్లను నిర్ణయిస్తుంది. ఈ నెల ప్రారంభంలో ఆర్‌బీఐ కీలక పాలసీ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు కోత విధించి 5.25 శాతానికి తగ్గించింది. గత వారం రిజర్వ్ బ్యాంక్ 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచింది. భారత్ సెప్టెంబర్ త్రైమాసికంలో 8.2 శాతం, జూన్ త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి చెందింది.

# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు...

### - సెన్సెక్స్ 54 పాయింట్లు డౌన్..




దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి, విదేశీ పెట్టుబడుల ఉప సంహరణ కొనసాగుతుండడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి చారిత్రాత్మక కనిష్ట స్థాయికి పడిపోవడంతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. గత సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,891.75 పాయిం ట్ల నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకొని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఆ తర్వాత అమ్మకాలతో మార్కెట్లు మళ్లీ ఒత్తిడికి గుర య్యాయి. ఇంట్రాడేలో 85,278.63 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. 85,267.66 పాయింట్ల కనిష్టానికి చేరాయి. చివరకు 54. 30 పాయింట్లు తగ్గి 85,213.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.65 పాయింట్లు తగ్గి 26,027.30 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,067 షేర్లు లాభపడ్డాయి. 1,864 షేర్లు పతనమయ్యాయి. ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌యూఎల్, ట్రెంట్ నిఫ్టీలో అత్యధిక లాభాలను ఆర్జించాయి. ఓఎన్‌జీసీ, ఎంఅండ్ఎం, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐషర్ మోటార్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీలు నష్టపోయాయి. రంగాల పరంగా పీఎస్‌యూ బ్యాంక్, మీడియా, ఐటీ, ఎఫ్ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.3 నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. ఆటో, ఫార్మా, టెలికాం 0.5 నుంచి ఒకశాతం వరకు తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4శాతం పెరిగింది.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి

# రూపాయి విలువ..!

రూపాయి పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ విపణిలో డాలరుతో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. సోమవారం ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూపాయి విలువ మరో 26 పైసలు పతనమై రూ.90.75 వద్దకు చేరుకుంది. రూపాయికి ఇప్పటివరకు ఇదే కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. భారత్-అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాకపోవడం, విదేశీ మదుపర్ల అమ్మకాలు రూపాయిపై ఒత్తిడి పెంచుతున్నాయి. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఆలస్యం వల్ల ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతినడంతో రూపాయిపై ప్రతికూల ప్రభావం పడుతోందని అనలిస్టులు చెబుతున్నారు. మార్కెట్ ఒడుదొడుకులు, డాలర్‌కు డిమాండ్ పెరగడం వంటివి కారణాలుగా పేర్కొంటున్నారు. గురువారం రూ.90.49 వద్ద ముగిసిన రూపాయి విలువ సోమవారం ఉదయం రూ.90.53 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 26 పైసలు నష్టపోయి రూ.90.75 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అయితే, 90.80 స్థాయులు వద్ద మద్దతు ఉందని, ఒకవేళ అదీ దాటితే రూ.91 మార్కు కూడా దాటి రూ.92కు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. రూపాయి విలువను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్‌కే వదిలేసిందని, తీవ్ర ఒడుదొడుకులు ఎదురైనప్పుడు మాత్రం జోక్యం చేసుకునే అవకాశం ఉందని ఫిన్రెక్స్ ట్రెజరీ అడ్వైజర్ ఎల్ఎల్‌పీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ భన్సాలీ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్‌లో డాలరు ఇండెక్స్ 98.37 వద్ద ట్రేడవుతుండగా.. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.36 వద్ద కొనసాగుతోంది. శుక్రవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో విదేశీ మదుపర్లు 1,114.22 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు.

# బంగారానికి మళ్లీ రెక్కలు..

### 10 గ్రాముల ధర రూ.1.37లక్షల పైనే

దేశీయ మార్కెట్‌లో బంగారం ధరకు మళ్లీ రెక్కలొచ్చాయి. పది గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.37లక్షలు దాటేసింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల పసిడి ధర రూ.1,37,430కు చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన బంగారం ధర రూ.1,25,850గా ఉంది. ఇక, కిలో వెండి ధర రూ.1,96,948 పలుకుతోంది. అంతర్జాతీయంగానూ బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి. ఔన్సు బంగారం ధర 4,340 డాలర్లు పలికింది. ఔన్సు వెండి ధర 63 డాలర్ల పైనే ఉంది. అమెరికా డాలర్ బలహీనపడటం, ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడం తదితర కారణాలతో ఈ లోహాల ధరలు పెరుగుతున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు, బంగారం, వెండి ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు పెరగడం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు వంటి కారణాలు కూడా పుత్తడి ధరలపై ప్రభావం చూపిస్తున్నాయని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

## కానాజిగూడను డివిజన్‌గా ప్రకటించడంపై హర్షం



**అల్వాల్, డిసెంబర్ 15 (నినాదం):** డిలీమిటేషన్‌లో భాగంగా అల్వాల్ సర్కిల్ లోని కనాజిగూడ ప్రాంతాన్ని గుర్తించి కానాజిగూడ 195 డివిజన్ గా ప్రకటించడంతో కనాజిగూడ వాసులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అల్వాల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ను కలిసి కానాజిగూడ డివిజన్ గానే కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానాజిగూడ కు 2 వందల సంవత్సరాల చరిత్ర ఉందని డివిజన్ గా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేసారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా కానాజీ డివిజన్లో కలపాలని కోరారు. కానాజిగూడ డివిజన్ ను ప్రకటించడంలో సహకరించిన ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాసులు నిరంజన్, నంద కుమార్,శ్రీధర్ రెడ్డి, సంతోష్ సాగర్, రామకృష్ణ, శ్రీకాంత్ ,వీరేశ్,సదానంద,రవీందర్, వేణు , కన్న,సంపత్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ




**అల్వాల్, డిసెంబర్ 15 (నినాదం):** శ్రీ శంకర శాశంక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్వాల్ జిహెచ్ఎంసి వర్కర్50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. భోజనం పెట్టడం జరిగింది . ఈ ప్రోగ్రములో ట్రస్ట్ చైర్మన్ రజని శ్రీనివాస్, శాశంక, ప్రవీణ్, బి కే శ్రీనివాస్, మధుసూదన్, బాలకృష్ణ జగన్మోహన్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా మారపెల్లి కుమార్



**రంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 13 (నినాదం) :** హైదరాబాద్ ఎల్బీ నగర్‌కు చెందిన మారపేల్లి కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ ఎస్సెసీ ల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా నియమిస్తూ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మారపల్లి కుమార్ గతంలో ఎన్ఎస్ యూఐ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్గా, విద్యారంగ సమస్యలపై పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేసినందుకు గాను ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, ఏఐసీసీ సెక్రటరీ మధు యాష్కి గౌడ్‌కు, అలాగే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ మారపల్లి కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, దళిత జాతి అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## డివిజన్ పునర్విభజనపై కార్పొరేటర్‌కు వినతిపత్రం



**కాప్రా, డిసెంబర్ 15 (నినాదం) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో భాగంగా డివిజన్ ప్రజాప్రతినిధుల నుంచి అభ్యంతరాలు మరియు ఫిర్యాదును స్వీకరించి వాటికి సంబంధించిన వినతి పత్రాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కర్ణన్ మరియు మేయర్ గద్వాల విజయలక్ష్మికి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ వినతి పత్రాలు అందజేశారు.

# మూడో విడత ఎన్నికలను సమన్వయంతో నిర్వహించండి

### కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్, డిసెంబర్ 15(నినాదం):** మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన విధంగా మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఈ నెల 17వ మూడవ విడత ఎన్నికలు పరిగి,కుల్కచర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ, మండలాల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపైన అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్,సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి మండల స్పెషల్ అధికారులు, ఎంపిడివోలు, తహసీల్దార్‌లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలునుండి ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలిం గ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణీ ప్రణాళిక ప్రకారం సరిగ్గా జరగాలన్నారు. పిఎస్ వారీగా మెటీరియల్ నెంబర్ ప్రకారం ఉండాలని, పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడే సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకోవాలని, పోలింగ్ స్టేషన్ వారీగా మెటీరియల్ చెక్‌చేసుకొని తీసుకోవాలని, మధ్యాహ్నం భోజనం అనంతరం పోలింగ్ స్టేషన్‌లకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్‌కి సంబందించిన నివేదికలను నిర్దేశిత సమయంలో ఫార్మాట్‌లకు తగ్గట్టుగా టిపోల్‌లో సబ్మిట్ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితిలో రీ కౌంటింగ్ చేయరాదని, సరియైన పద్ధతిలో కౌంటింగ్ జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీఓ, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్‌లు, ఆర్వో లు, పి ఓ లు, ఓపిఓ లు, మైక్రో అబ్సర్వర్‌లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఓ శ్రీనివాస్, డి ఆర్ ఓ మంగీ లాల్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీక

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్‌లో మొహమ్మద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని భక్తులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు ఐక్యతతో కలిసి పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి గర్వకారణమని అన్నారు. ఈ ప్రాంతంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, వేడుకల నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ రఫీక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మక్సుద్ అలీ, శేఖర్ రావు, వహీద్ ఖురేషి, ప్రభాకర్ గుప్తా,అఫ్సర్, షౌకత్ అలీ, సాజిద్, అల్లు, రమ్మీ గౌడ్,కాలనీ వాసులు వెంకటేష్ యాదవ్, కృష్ణ గౌడ్, మక్బూల్, సాగర్ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సరైన పద్ధతిలో డివిజన్లు విభజించండి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్



**రాజేంద్రనగర్ డిసెంబర్ 15 (నినాదం) :** మణికొండ మున్సిపాలిటీ నీ ఇటీవల జిహెచ్ఎంసి పరిధిలోకి విలీనం చేసి రెండు డివిజన్లుగా ఏర్పాటు చేసిన సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యంతరాలను మణికొండ జిహెచ్ఎంసి సర్కిల్ ఆఫీస్ లో మేనేజర్ శ్రీధర్ కు అందజేశామని కాంగ్రెస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు జితేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీని సరైన పద్ధతిలో డివిజన్లుగా విభజించలేదని అతి తక్కువ ఓటర్ల జనాభా కలిగిన నార్సింగి మున్సిపాలిటీ మూడు డివిజన్లుగా విభజించినప్పుడు మణికొండ సర్కిల్లో రెట్టింపు 90 వేలకు పైగా ఓటర్లు ఉన్న, మూడు లక్షలకు పైగా జనాభా కలిగి ఉన్న మణికొండ ప్రాంతాన్ని రెండు డివిజన్ గా విభజించడాని వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలియజేశారు. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని మణికొండ మున్సిపాలిటీని నాలుగు డివిజన్లుగా ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ శేషమన్నారు ., ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్ , బి రాజు, ముత్యాలు, పురుషోత్తం, తాజుద్దీన్, ఏ రాజు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సతీష్, అఖిల్ , ప్రవీణ్ కుమార్, మహేందర్ రెడ్డి, రవికాంత్, నరేందర్, కుమార్, శరత్, శ్రవణ్, పవన్, కరుణాకర్, మనోజ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత రాణించాలి



**మహేశ్వరం, డిసెంబర్ 15 (నినాదం):** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు, హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్‌లోని ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ప్లాస్టిక్ అండ్ డిస్పోజబల్‌ను భారతీయ జనతా పార్టీ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు రామ్ నివాస్, ప్రకాష్, చోటు నివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... నాణ్యమైన అన్ని రకాల ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చెందలంటే మారుతున్న కాలాను గుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, స్థానికులు నాయకులు సిబ్బందులు అభిమానులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకూర్ అభివృద్ధికి మైనంపల్లి హనుమంతరావు కృషి



**అల్వాల్, డిసెంబర్ 15 (నినాదం):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని కౌకూర్ లో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సహకారంతో అనేక కార్యక్రమాలు అమలు చేసుకోవడంతోపాటు స్థానికంగా సమస్యలను శాశ్విత ప్రతిపాదన పరిష్కరించుకోవడం జరిగింది. కార్పొరేటర్ జితేంద్రనాథ్ సహకారంతో కౌకూర్ ప్రాంతంలోని కాలనీలలో తాగునీటి పైప్‌లైన్ పనులు నేడు విజయవంతంగా పూర్తయ్యాయి. రాజీవ్ గృహ కల్ప మెయిన్ లైన్ నుండి భరత్ నగర్ పోచమ్మ దేవాలయం వరకు పైప్‌లైన్‌ను విస్తరించడం ద్వారా, ఎన్నాళ్లుగానో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు శాశ్వత పరిష్కారం లభించింది. అభివృద్ధి చెందుతున్న మల్లా రెడ్డి కాలనీ. ఫేజ్ 2లో తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తికావడంతో స్థానికులకు ఎంతో ఊరట కలిగింది. ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పనులు పూర్తవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తాగునీరు వంటి అత్యవసర అంశాలను మైనంపల్లి హనుమంత్ రావు నిరంతర పర్యవేక్షణ మద్దతుతో పూర్తి చేస్తున్నానని మల్లికార్జున్ తెలిపారు. పనులు వేగంగా పూర్తిచేసినందుకు స్థానిక ప్రజలు తమ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించిన మైనంపల్లి హనుమంత్ రావు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ కీర్తిని విస్మరించిన బాలసుబ్రహ్మణ్యం విగ్రహం పెట్టడం సరికాదు

### ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి డిమాండ్



**జవహర్ నగర్, డిసెంబర్ 15 (నినాదం):** తెలంగాణ కీర్తిని ఖ్యాతిని విస్మరించిన బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని ఆవిష్కరించవద్దని టియు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా ప్రజాస్వామికంగా అరెస్టు చేయడం తగదన్నారు. ఆత్మ బలిదానాలతో ఏర్పడిన స్వరాష్ట్రంలో తెలంగాణ వ్యతిరేకుల విగ్రహాన్ని పెట్టడం యావత్ సమాజ ఆత్మ గౌరవం తాకట్టు పెట్టినట్టేనని పేర్కొన్నారు. సీఎం బేషరతుగా విగ్రహావిష్కరణ ను విరమించుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామన్నారు. తెలంగాణ పాటను తన నోట ఏ రోజు పాడని బాలసుబ్రమణ్యం విగ్రహం ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు.

# వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయండి

### అధికారులను కోరిన ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 191 శ్రీనివాస్ నగర్ కాలనీలో గతవారం హైడ్రా 10 ఎకరాల ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేయడం జరిగింది. ప్రభుత్వ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఉపయోగపడడమే కాకుండా ప్రభుత్వ భూమి పరిరక్షణకు ఉపయోగపడుతుందని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఆకుల సతీష్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 191, శ్రీనివాస్ నగర్ కాలనీ, నిజాంపేట్ నందు ప్రభుత్వ భూమి 10 ఎకరాలు 11/12/2025 న హైడ్రాధికారులు ఈ ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగించి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణ పైన మేము పలుమార్లు కలెక్టర్, ఎమ్మార్వో, హైడ్రాకు ఫిర్యాదు చేశామన్నారు. అప్పటి ఎమ్మార్వో పూల్ సింగ్ మా ఫిర్యాదు మేరకు ప్రభుత్వ భూమిని ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ( ఎల్ ఆర్ నెంబర్ బి/303/2020). ఎమ్మార్వో రిపోర్టు ఆధారంగా కలెక్టర్, హైడ్రాకు ఫిర్యాదు చేశామన్నారు. చివరికి ఈ ప్రభుత్వ భూమిని హైడ్రాధికారులు ఆక్రమణలు తొలగించి రక్షించడం కాకుండా ఫ్రిన్సింగ్ వేశారు. కావున ప్రభుత్వ భూమి భవిష్యత్తులో ఆక్రమణ గురికాకుండా ఉండాలంటే ఈ ప్రభుత్వ భూమి చుట్టూ వాకింగ్ ట్రాక్ వేయడం వల్ల ప్రజలకి ఉపయోగంగా ఉండటమే కాకుండా, ప్రభుత్వ భూమి మరొకసారి ఆక్రమణకు గురి కాకుండా ఉంటుంది. హైడ్రా పెన్సింగ్ వేసిన పది ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ (హైడ్రా పెన్సింగ్ ఆసుకొని) వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసే విధంగా నిజాంపేట్ సర్కిల్/బాచుపల్లి రెవెన్యూ అధికారులకి రోల్ ఇవ్వడం కాకుండా, 10 ఎకరాల ప్రభుత్వ స్థలం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ప్రజా వినియోగంలోకి, ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. సర్వేనెంబర్ 454 బాచుపల్లి లో ఆకృతి కన్స్ట్రక్షన్ ఆక్రమణ తొలగించాలని, గాజులరామారం నందు 328 సర్వే నెంబర్ చూపించు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 329లో ఆక్రమణ/నాల కన్వెన్షన్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వేనెంబర్ 80,82,83,84,90,91,95 బాచుపల్లి నందు ప్రభుత్వ భూముల ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని ప్రజల ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు చైతన్య మహిళా మండలి కీలక అడుగు







### 2025-26లో 360 మంది మహిళలకు నైపుణ్యాలు, ఆర్థిక అవగాహన శిక్షణ

**మహేశ్వరం, డిసెంబర్ (15 నినాదం):** ఓరాకిల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) సహకారంతో చైతన్య మహిళా మండలి ( సీఎంఎం) పేద మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా మహిళలకు టైలరింగ్‌లో ప్రాయోగిక శిక్షణతో పాటు ఆర్థిక సాక్షరత, నాణ్యత నియంత్రణ, మార్కెట్ అనుసంధానం, నిరంతర మెంటారింగ్ అందిస్తున్నారు. శిక్షణ పూర్తిచేసిన మహిళలు స్వయం ఉపాధి ద్వారా స్థిర ఆదాయం పొందేలా అవసరమైన నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించబడుతోంది. 2024%-%25 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మొత్తం 990 మంది మహిళలు ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఆగస్టులో ప్రారంభమైన రెండో బ్యాచ్‌కు చెందిన 180 మంది మహిళలు నవంబర్ 30న శిక్షణను పూర్తిచేయగా, డిసెంబర్ 15న నిర్వహించిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో వారికి శిక్షణ ధ్రువపత్రాలతో పాటు తక్షణ ఉపాధికి ఉపయోగపడే కుట్టుమిషన్‌లను అందజేశారు. ఈ బ్యాచ్‌తో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 360 మంది మహిళలకు శిక్షణ అందించిన చైతన్య మహిళా మండలి, మహిళల గౌరవం, స్వావలంబన మరియు స్థిర జీవనోపాధి దిశగా ఓరాకిల్‌తో కలిసి తన నిబద్ధతను మరోసారి చాటింది. కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారుల హృదయస్పర్శి అనుభవ పంచుకోలు ఈ ప్రాజెక్టు తెచ్చిన మార్పును స్పష్టంగా చూపించాయి. తమలో కొత్త ఆశ, ఆత్మవిశ్వాసం నింపిన ఈ కార్యక్రమాలు సమాజానికి ఆశాకిరణంగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు.

# రిటైర్ అయినా.. కుర్చీవదలని ఉద్యోగులు

### జెఎండి అండదండలతో ఇష్టారాజ్యం
### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగ దివ్యాంగులు



**మహేశ్వరం, డిసెంబర్ 15 (నినాదం):** ఉద్యోగం, ఉపాధి లేక చదువుకున్న నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతుంటే మరో వైపు పదవీ విరమణ పొందిన కుర్చీ వదలని ఉద్యోగులు ఒకే చోట పాతుకుపోయి పనిచేయడం నిరుద్యోగుల ఆగ్రహానికి కారణమవుతోంది. అవినీతి ఆరోపణలు ఎదు ర్కొంటున్న కొంతమంది ఉద్యోగులు రిటైర్ అయిన త ర్వాత కూడా కుర్చీ వదలకుండా అదే పోస్టులో, అదే స్థానంలో కొనసాగుతున్న పరిస్థితి దివ్యాంగుల కార్పొరే షన్లో నెలకొంది. డిగ్రీలు, పిజీలు లాంటి ఉన్నత విద్య నభ్యసించిన దివ్యాంగ నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో ఉ ద్యోగాల కోసం వేచి చూస్తుంటే, ఉద్యోగం వేచి చూస్తుంటే, ఉద్యోగం కాదు కదా తమకు కనీసం ఉపాధి అయినా కల్పించాలని మొరపెట్టుకుం టున్నా దివ్యాంగుల సంక్షేమశాఖ, దివ్యాంగుల కా ర్పొరేషన్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వికలాంగుల రాజ్యాధికార ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు వంశరాజ్ రామచంద్ర ఆందోళన వ్యక్తంచేశారు. చదువు కున్న దివ్యాంగ యువత చాలా మంది ఉన్నా దివ్యాంగుల కార్పొరేష న్లోనే ఖాళీ స్థానాలు భర్తీ చేయకుండా రిటైర్డ్ అయి న వారినే కొనసాగిస్తూ సంస్థ యాజమాన్యం దివ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. దివ్యాంగుల కార్పొరేషన్ కేంద్ర కార్యాలయంలో కీలకస్థానాల్లో కొంత మంది రిటైర్డ్ అయ్యి కొనసాగుతున్నారని, వారిపై అనేక ఆరోపణలు ఉ న్నాయని ఆయన తెలిపారు. సంస్థ యాజమాన్యం అం డదండలతోనే రిటైర్డ్ సిబ్బంది కొనసాగు తున్నారని, సమయపాలన పాటించకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపిం చారు. సంస్థ జెఎండి ఉద్దేశ పూర్వకంగా వారిని కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు. వారిని తొల గించి నిరుద్యోగ దివ్యాంగ యువతను తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం కాంట్రాక్ట్ పద్దతిలో తీసుకున్నా దివ్యాంగ విద్యా వంతులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కాగా తెలంగాణ ఏర్పడిన తర్వాత దివ్యాంగుల సంక్షేమ శాఖలో గత 12 ఏండ్లుగా ఒకేచోట పాతుకుపోయి జెఎండి పనిచేస్తున్నారని, జెఎం డితో పాటు రిటైర్డ్ ఉద్యోగులను వారి స్థానాల నుండి తప్పించినప్పుడే సంస్థ మనుగడ సాధ్యమని ఆయన అభిప్రా యపడ్డారు. ఈ విషయంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోవడం పట్ల దివ్యాంగులు విస్మ యం వ్యక్తం చేస్తున్నారు. జెఎండిపై ప్రారంభంలో సంస్థ చైర్మన్ కూడా ఆరోపణలు చేసినా ఇప్పటివరకు విచారణ జరిపించకపోవడంపై దివ్యాంగులు దివ్యాంగులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జెఎండితో పాటు రిటైర్డ్ సిబ్బంది టైం పాస్ చేస్తున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసు కెళ్లనున్నట్లు వంశరాజ్ రామచంద్ర పేర్కొన్నారు. కాగా సంస్థ ప్రధాన కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగులను కొనసాగిస్తూ, సంస్థ యూనిట్లులో ఉద్యోగుల పదవీ విరమణతో యూనిట్లు మూతపడుతున్నా వారిని ఎందుకు కొనసాగించడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్కడ వారిని కొనసాగించినట్లైతే కనీసం యుని ట్లు మూతపడేవి కావని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వంశరాజ్ రామచంద్ర కోరారు.

## జవహర్‌నగర్‌లో కోతుల బీభత్సం

### సమస్య పరిష్కరించాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**జవహర్ నగర్, డిసెంబర్ 15 (నినాదం):** కోతుల బెడద నుండి బృహత్ నగరపాలక సంస్థ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలకు విముక్తి కల్పించాలంటూ సోమవారం జవహర్ నగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంతకు జవహర్ నగర్ లోని వివిధ కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ జవహర్ నగర్ పరిధిలోనీ వివిధ కాలనీలలో కోతుల బెడద ఎక్కువగా ఉందని రోజు రోజుకు కోతులు కాలనీలోని ఇండ్లలో చేరి బీభత్సం సృష్టిస్తున్నాయని ముఖ్యంగా దేవేందర్ నగర్ కాలనీ, పి ఎస్ రోడ్, సాయి గణేష్ కాలనీ ,జయశంకర్ కాలనీ, నందమూరి నగర్ కాలనీ, చెన్నాపురం , న్యూ దేవేందర్ నగర్, ప్రగతి నగర్, తదితర ప్రాంతాల్లో కోతులు విపరీతంగా సంచరిస్తున్నాయని కోతుల బెడదతో పిల్లలు బయటికి రావాలన్నా భయపడుతున్నారని కాలనీలోని ఇండ్లమీదికి ఎక్కి రేకులు, నీళ్ల ట్యాంకులు ,పైపులు విరగగొడుతున్నాయని ముఖ్యంగా చిన్నపిల్లల వెంబడి పడి భయపెడుతున్నాయని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన డిప్యూటీ కమిషనర్ కోతుల బెడద లేకుండా నివారణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, జక్కుల భాస్కర్ పటేల్, దాసు, ఉమర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ దుందిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో మొదటి బ్లాక్ లబ్దిదారులు నిర్వహించిన మొక్కలు నాటే ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని, పచ్చదనాన్ని పెంపొందించుకోవాలంటే విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుంటేనే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దొంతి మహేష్ ముదిరాజ్, సాదూయాదవ్, సల్మాన్ రాజ్, 1వ బ్లాక్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, కమిటీ సభ్యులు సతీష్ మహిళలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో గ్రామాభివృద్ధి

**మహాదేవపూర్ సర్పంచ్‌గా అక్బర్ ఖాన్ హసీనా భానును గెలిపించండి**

**డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్**



**మహాదేవపూర్ డిసెంబర్ 15, (నినాదం):** ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అక్బర్ ఖాన్ హసీనాబాను ను గెలిపించాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అన్నారు. మూడో విడత ఎన్నికలలో ప్రచారంలో చివరి రోజు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాదేవపూర్ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో అక్బర్ ఖాన్ హసీనాబాను మహాదేవపూర్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారని, మహాదేవపూర్ ప్రజల ఆశీస్సులు వారిపై ఉండాలని వారిని మహాదేవపూర్ సర్పంచ్ గా గెలిపిస్తే మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాడని ఆయన తెలిపారు. మార్ముల ప్రాధమైన మాదాపూర్ లో డిగ్రీ కళాశాల గతంలో ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి బాటలు వేసిన నాయకుడని, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటున అందించే మంత్రి శ్రీధర్ బాబు నియమించిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత రవాణా, రైతులకు బోనస్ లాంటి అనేక సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టి ప్రజలకు అందిస్తుందని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గద్దెనెక్కితే ప్రజల సమస్యలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి తోపాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు టెక్నాలజీ ఇన్నోవేటివ్ అవార్డు





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్)కు ఈటి టెక్నాలజీ ఫీచర్ రెడీ 2025 అవార్డు వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ తెలిపారు. ఈ అవార్డును కళాశాల లెక్చరర్ డాక్టర్ రామకృష్ణ మూర్తి హైదరాబాద్ వేదికగా తీసుకున్నారని చెప్పారు. ఈ అవార్డును హైదరాబాద్ కు చెందిన ఈ టెక్నో ఎక్స్ అనే సంస్థ ఆరవ ఎడిషన్ లో భాగంగా వనపర్తి డిగ్రీ కళాశాలకు సాంకేతికత ద్వారా విద్యను అభివృద్ధి చేయడం, కళాశాలలో వినూత్న టెక్నాలజీ, వాటి ప్రభావం, సృజనాత్మకత వంటి విభిన్న రంగాలలో ప్రతిభను గౌరవిస్తూ అవార్డు ఇచ్చినట్లు తెలిపారు. విద్యా భవిష్యత్తును రూపు దిద్దుతూ కళాశాలలో సానుకూల మార్పును తీసుకువస్తున్న సందర్భంగా ఈ కళాశాలకు ఈ అవార్డు ఇవ్వడం గర్వకారణమని అన్నారు. ఈ అవార్డు రావడం పట్ల స్టాఫ్ హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యా లయం నుండి 3వ విడత గ్రామ పంచాయతి ఎన్నికలు జరుగనున్న కాటారం, మల్హర్, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాల రెవెన్యూ, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ విడత నిర్వహణలో భాగంగా 16న పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 17న పోలింగ్, 2 గంటల తదుపరి ఓట్లు లెక్కింపు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. మొదటి, రెండవ విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారని భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదే స్ఫూర్తితో 3వ విడత జరుగనున్న ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. విధులు కేటాయించిన సిబ్బంది 16న ఉదయం 10 గంటల వరకు మెటీరియల్ పంపిణీ కేంద్రా లకు చేరుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి పరిశీలన అనంతరం కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17న జరుగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 17న ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, తదుపరి మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వయోవృద్ధులు, దివ్యాంగుల సౌలభ్యతకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మండల పర్యవేక్షణ అధికారులు పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేయాలని సూచిం చారు. ఓటర్లు అధికంగా పోలింగ్ కేంద్రాల కు అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, డిఆర్డీఓ బాలకృష్ణ, నాలుగు మండలాల ఎంపీడీఓలు, తహసిల్దారులు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర క్షేత్రంలో ఉత్తర పీఠాధిపతులు





**మహాదేవపూర్ డిసెంబర్ 15, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర క్షేత్రంలో600 మంది ఉత్తర పీఠాధిపతులు, సాధువులతో కలిసి పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. గోదావరి నది కార్యక్రమంలో భాగంగా పరమ పూజ్య మలుక్ పీఠాధి ఈశ్వర్ శ్రీ జగద్ గురుదావారాచార్య స్వామి రాజేంద్ర దాస్ మహారాజ్ బృందావన్ యూపి ఆధ్వర్యంలో కాళేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంఘంలో పుణ్య స్నానాల ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేక అర్చనలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో అర్చకులు పీఠాధిపతులకు, సాధువులకు భాజ భజంత్రీలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. శుభానంద్ దేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు చేశారు. పీఠాధిపతులు సాధువుల దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కాళేశ్వర క్షేత్రాన్ని చేరుకొని దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు సరస్వతి పుష్కరాలు విశిష్టత నేపథ్యంపై భక్తులకు వివరించారు. ఆదివారం సాయంత్రం కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్న పీఠాధిపతులు సాధువులు బస చేసి సోమవారము ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతులకు సాధువులకు ఆలయ పూజారులు స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి మహాదాశిర్వాదాన్ని అందజేశారు. కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బంధవస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి మహేష్ ఆధ్వర్యంలో భక్తులకు పీఠాధిపతులకు ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

### ప్రజా సంక్షేమమే నా ధ్యేయం

# గుడాల అరుణ శ్రీనివాస్



**మహాదేవపూర్ డిసెంబర్ 15, (మహాదేవపూర్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుడాల అరుణ శ్రీని వాస్ ప్రజా సంక్షేమమే నా ధ్యేయమని ప్రచార పర్వంలో ఓటర్ల కు విన్నవించుకుంటుంది. గతంలో మహాదేవపూర్ జెడ్‌పిటిసిగా పనిచేసే ప్రజల మధ్యలో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ పనిచేశానని ప్రజల సంక్షేమం కోసం తాను పాటుపడతానని ఓటర్లకు విన్నవించుకుంటూ ప్రచార పర్వంలో ముందుకు సాగుతుంది. తన కుటుంబ ప్రజా సమస్యల కోసం ఎల్లప్పుడూ పాట పాడుతూ ప్రజల బాగోగులకు తాను ప్రజల వెంట నడుస్తానని ప్రజలే తన బలమని ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రజల వెంట తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఆమె తెలుపుతుంది. ప్రజలు ఆశీర్వదిస్తే తాను మహాదేవపూర్ సర్పంచ్ గా గెలిచి ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆమె ఓటర్లకు తెలుపుతుంది.

## కాంగ్రెస్‌లో చేరికలు



**మహాదేవపూర్ డిసెంబర్ 15, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కుదురు పల్లి మాజీ సర్పంచ్ గట్టయ్య సరిత టిఆర్ఎస్ పార్టీని వీడి సోమ వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్ది ల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దుల శీను బాబు ఆదేశాల మేరకు భూపాల్ పల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు

## వేం చారిటబుల్ ట్రస్ట్ స్వెటర్స్, జాకెట్స్ పంపిణీ



**మహబూబాబాద్ డిసెంబర్ 15(నినాదం):** సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం స్టేషన్,దన్నసరి, సబ్ స్టేషన్ తండా,విలేజ్ కేసముద్రం, అమీనపురం గ్రామాల పరిశుద్ధ్య కార్మికులకు 85 మందికి వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వెటర్స్ మరియు జాకెట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అందజేసిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గారు,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు గారు,జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి గారు,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి గారు.ఈ సందర్భంగా వేం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వేం కృష్ణ భార్గవ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపాలిటీ కమిషనర్ టి శ్రీనివాస రావు,బండారు దయాకర్, తెరల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, ఎండీ అయుబ్ ఖాన్,వేముల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఎన్నిక రద్దు చేయాలి

**కోదాడ/అనంతగిరి ( నినాదం):** ఉప సర్పంచ్ ఎన్నిక రద్దుచేసి మరల ఎలక్షన్ నిర్వహించి మాకు న్యాయం చేయాలని అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నందిగామ శ్రీనివాస్, వార్డు మెంబర్లు బుర్ర భవాని, అమరబోయిన వంశీ, తమలపాకుల వెంకటేష్, చుండూరు రాణి సంతకాలతో కూడిన వినతి పత్రం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు సోమవారం అందజేశారు.. వారు మాట్లాడుతూ.. ఆదివారం గ్రామంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించారని సర్పంచ్ వార్డు సభ్యులు గా గెలిచామని మేము గెలిచిన తర్వాత మాకు ఎలాంటి నియా మక పత్రాలు ఇవ్వలేదన్నారు. మమ్ములను ఒక రూములో పెట్టి తాళం వేసి భయభ్రాంతులకు గురిచేసి ఉపస ర్పంచ్ ఎలక్షన్ నిర్వహించారని వారు ఆరోపిస్తున్నారు. ఉపసర్పంచ్ ఎన్నిక రద్దు చేసి మరల ఎలక్షన్ నిర్వహించాలంటూ వినతి పత్రంలో కోరారు.

# ప్రజల పక్షాన పోరాటం చేసేది బిఆర్ఎస్ పార్టీ

**కాంగ్రెస్ పార్టీని నమ్మితే గోసపడక తప్పదు**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**మహాదేవపూర్ డిసెంబర్ 15, (నినాదం):** ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజా సమస్యలను తీర్చేది బిఆర్ఎస్ పార్టీ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికలలో భాగంగా చివరి రోజు ప్రచారంలో మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గుడ్డిగా నమ్మితే ప్రజలు మోసపోక తప్పదని ప్రజా సమస్యలు తీర్చడానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేదారి గీతను ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన ప్రజలను ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు పలు రకాల హామీలను ఇచ్చిందని వాటి గురించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రశ్నించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కేదారి గీతను గెలిపించి హామీలు నెర వేర్చేలా పోరాటం చేసేందుకు సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని ఆయన సూచించారు. సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తి కలిగిన గీత ఈ ప్రాంత అభివృద్ధిపై ఎంతో పట్టుదలతో ఉన్నారని ఆమె సర్పంచ్ అయితే ఎవరితో పని ఉండదని మహిళలు సర్పంచ్లు అయితే వారి కుటుంబ సభ్యులకు రాజకీయాలు చేస్తున్నారని కానీ గీత తను ఒంటరిగా ప్రజల సమస్యలపై పోరాడుతుందని ఆమె గెలుపు ప్రజల సమస్యలకు పరిష్కారం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెర వేర్చకపోవడం దురదృష్టకరమని ఆయన ఎద్దేవా చేశారు. చిన్న కాళేశ్వరం కెనాల్ పనులను జరగకుండా రైతులకు న్యాయం చేసే విధంగా గీత తన వంతు సహాయ సహకారాలు అందిస్తుందని ఆమెను ఓటు వేసి మహాదేవపూర్ సర్పంచ్‌గా గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, పార్టీ నాయకులు ఆన్నారి ప్రకాష్, అలీమ్ ఖాన్, తడకల రమేష్, పెండ్యాల మనోహర్, తోపాటు బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

### నన్ను ఆశీర్వదించినందుకు

## వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటాను

**-సద్దుల కళ్యాణి శ్రీశైలం**



**మునుగోడు డిసెంబర్ 15 (నినాదం) :** మునుగోడు గ్రామపంచాయతీ ఎన్నికలలో 12వ వార్డ్ సభ్యులుగా అవకాశం ఇచ్చి గెలిపించినందుకు వారికి ఎంతో రుణపడి ఉన్నానని, సద్దుల కళ్యాణి శ్రీశైలం అన్నారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్న ప్రజలతో మమేకమై వారికి అనుగు ణంగా సేవ చేస్తానని తెలిపారు. వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీర్చే దిశగా పయనిస్తానని, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతానని అన్నారు. ఒక వార్డు కే పరిమితం కాకుండా గ్రామాభివృద్ధిలో కూడా తోడ్పడుతామని తెలియజేశారు.

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**నా గెలుపులో కీలకపాత్ర డేగ కొండయ్య, కొండపల్లి వాసు**

**అనంతగిరి సర్పంచ్ నకిరికంటి వీరబద్రమ్మ**



కోదాడ/అనంతగిరి(నినాదం): ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో అనంతగిరి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన నకిరికంటి వీరభద్రమ్మ యల్లయ్య అన్నారు. సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకు రెబల్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా గెలుపు కోసం పనిచేశారని కార్యకర్తల వలన 350 ఓట్ల మెజార్టీని సాధించగలిగామని తెలిపారు. గ్రామంలోని ప్రజా సమస్యలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వద్దకు తీసుకువెళ్లి గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కొంతమంది స్వార్థ రాజకీయాల వలన పార్టీని తీవ్ర నష్టం చేశారని కార్యకర్తల అభిమానుల సహకారంతో అవినీతిరహిత పాలన అందిస్తామన్నారు. నా గెలుపులో డేగ కొండయ్య, కొండపల్లి వాసు పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాదాసు రాంబాబు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరికంటి ఎల్లయ్య ,కొంద్రు వీరబాబు, కొత్తపల్లి శ్రీను ,నకిరికంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు

### ఎన్నికల విధులు

## బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్**



**మహాదేవపూర్ డిసెంబర్ 15, (నినాదం):** ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పోలీసులకు సూచించారు. సోమవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులలో అలసత్వం ప్రదర్శించకుండా విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆయన అన్నారు. ఎన్నికలలో పాటించవలసిన జాగ్రత్తలు, విధుల పై ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి బ్యారేజీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్ తో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

### పంచాయతీ ఎన్నికలు

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన



**మహాముత్తారం,డిసెంబర్ 15(నినాదం):** జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై సోమవారం మహాముత్తరం మండలం పోలారంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో టి.ఎస్.ఎస్. కళాకారులు కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. కళాజాతల ద్వారా ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, స్వచ్ఛమైన-స్వచ్ఛగా ఎన్నికలలో ప్రతి ఓటరు భాగస్వామ్యం ఎంతో కీలకమని సందేశాన్ని అందించారు. ప్రతి అర్హత ఉన్న పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును విని యోగించి ప్రజాస్వామ్యానికి బలం చేకూ ర్చాలని ఎన్నికలను నిర్దిష్ట నియమావళి ప్రకారం శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాం గం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా విని యోగించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి సెగ్గం శిరీష, జాడి సుమలత, పులి రాధిక, ఆత్మకూరు మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, గద్దం నాగమణి, కాస స్వాతి, పాల్గొన్నారు. ఓనపాకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతతో పనిచేసి

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ డిసెంబర్ 15( నినాదం ):** సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు బాధ్యతతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకటి రంగారెడ్డి కోరారు. మండలంలోని గూడూరుకు చెందిన బిఆర్ఎస్ మద్దతుతో సిపిఎం అభ్యర్థి బోగ్గారపు కృష్ణయ్య గెలవగా సోమవారం స్థానిక అమరవీరుల కార్యాలయంలో సర్పంచు వార్డు మెంబర్లకు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి సంపాదన కోసం కాకుండా బాధ్యతగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నిత్య ప్రజలకు అందుబాటులో ఉండి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల కోసం పనిచేసే కృష్ణయ్యను ప్రజలు ఆదరించి గెలిపించినందుకు గ్రామ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ సిపిఎం మద్దతుతో అనేక గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారని ఇదే సహకారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, సిపిఎం బిఆర్ఎస్ వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎవరు భయపడొద్దు భవిష్యత్తు బిఆర్ఎస్‌దే

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**



**మిర్యాలగూడ డిసెంబర్ 15 నినాదం :** గెలుపొందిన సర్పంచులు ఎవరు భయపడద్దని ఏ విధమైన ప్రలోభాలకు లొంగొద్దని భవిష్యత్ బి.ఆర్.ఎస్ దేనని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు అన్నారు సోమవారం రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన మరియు పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు సర్పంచులుగా మరియు గ్రామ ఉప సర్పంచ్ లుగా గ్రామ వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారందరికి శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాలతో , పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు మిర్యాలగూడ నియోజకవర్గంలో మండలాల వారిగా విజేతలుగా నిలిచిన సర్పంచుల వివరాలు

**మిర్యాలగూడ...**జేత్యా తండా- పాశం హైమా నరసింహ రెడ్డి, దొండవారిగూడెం- అలకాని రమణ, భల్లునాయక్ తండ- ధనావత్ కమిలి బాలాజీ నాయక్, బోట్య నాయక్ తండ- బానోతు సాగర్ నాయక్, జాలుబాయి తండా- బుక్య రమేష్ నాయక్, కాల్వపల్లి- జక్కుల ఎల్లయ్య, కొత్తగూడెం- పిసికే ప్రసాద్, లక్ష్మీపురం- ఆవుల మల్లారెడ్డి, సీతియా తండా- ధనావత్ రవి నాయక్ ,శ్రీనివాస్ నగర్- వాసంశెట్టి మంగమ్మ గోవిందు, సుబ్బారెడ్డి గూడెం- కందుల సైదులు, తక్కెళ్ళపాడు తండా- బుక్య కిషన్ నాయక్, ఉట్లపల్లి- కొనకంచి చంద్రశేఖర రావు, వాటర్ ట్యాంక్ తండా- ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, గోగువారిగూడెం- కొండ అరుణ సోమయ్య, గూడూరు- బొగ్గరపు కృష్ణయ్య

**దామరచర్ల**

కేశవపురం- ఆడోతు లింగానాయక్, గౌనియా తండా -ధనావత్ స్వాతి శ్రీను నాయక్, కొత్తపేట తండా- ధనావత్ శ్రీను నాయక్, గాంధీనగర్- పోలగాని ఎల్లమ్మ వెంకటయ్య, పుట్టలగడ్డ తండా- ఆంగోతు లలిత హాథీరాం నాయక్, రాజగట్టు- ఆదేపు సంజీవ్ కుమార్, కల్లేపల్లి- సరోజ బాషా, వాడపల్లి- ఆలేటి సంధ్య సుదర్శన్, గణేష్ పహాడ్- రాతల రమేష్ నాయక్

**అడవిదేవులపల్లి**

మొల్కచర్ల- మాంగని ముని నాయక్, నడిగడ్డ- మూడవత్ బంగారు మాడుగులపల్లి తోపుచర్ల- నన్నేబోయిన పార్వతమ్మ చంటి, సీతియా తండా- రాయారపు వెంకన్న, కుక్కడం- ఊర ప్రసన్న రాబర్ట్, గంద్రవానిగూడెం- బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్, చిరుమర్తి- కూరెళ్ళ నాగమణి వెంకటచారి

**వేములపల్లి**

వేములపల్లి గ్రామం -పుట్టల సందీప్, రావులపెంట- సందరబోయిన చంద్రయ్య, శెట్టిపాలెం- పెద్దపంగ సైదులు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమములో చిర్ర మల్లయ్య యాదవ్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, ఎండి.యూసఫ్, అంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, గుగులోతు వీరబాబు నాయక్, కొండారపు బ్రదర్స్, పాలుట్ల బాబయ్య, పులి జగదీష్, సచిన్ నాయక్, అలుగుబెల్లి గోవింద్ రెడ్డి, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, సైదా నాయక్, గౌరియా నాయక్, రామావత్ మేష నాయక్, పొట్ల వెంకటేశ్వరరావు, వింజం శ్రీధర్, చిట్టిపోలు సైదయ్య, వంకాయల సైదయ్య, అనంతలక్ష్మి తదితరులు ఉన్నారు.

# డిలిమిటేషన్ ప్రక్రియను పరిశీలించాలి

## జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ కార్పొరేటర్లు



**అల్వాల్, డిసెంబర్ 15 (నినాదం)**

మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణణ్ ఐఏఎస్ జిహెచ్ఎంసి సీసీపీ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిలిమిటేషన్ ప్రక్రియకు సంబంధించి ఇటీవల విడుదలైన గెజిట్ నోటిఫికేషన్‌పై పూర్వ పరిశీలన చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సర్కిళ్లు, డివిజన్ల వారీగా ప్రజలకు అభ్యంతరకరంగా ఉన్న అంశాలను, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న మార్పులను కమిషనర్ కు వివరంగా తెలియజేశారు.డిలిమిటేషన్ ప్రక్రియలో ప్రజల అభిప్రాయాలు, భౌగోళిక పరిస్థితులు, జనాభా సాంద్రతలను పరిగణలోకి తీసుకొని న్యాయసమ్మతమైన మార్పులు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.అల్వాల్ సర్కిల్‌కు సంబంధించిన అంశాలుఅల్వాల్ డివిజన్‌ను "టెంపుల్ అల్వాల్"గా మార్చడాన్ని ఉపసంహరించి, యథావిధిగా "అల్వాల్"గానే కొనసాగించాలని కోరారు. అలాగే అల్వాల్ డివిజన్‌కు చెందిన రీట్రీట్ కాలనీ, బీహెచ్ఈఎల్ కాలనీ, తిరుమల ఎంక్లేవ్, వెంకట్ రమణ కాలనీ, చంద్రపురం కాలనీలు అల్వాల్ డివిజన్‌లోనే కొనసాగించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. వెంకటాపురం డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీ, బోరాహ కమ్యూనిటీ, లోటస్ పాండ్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఆర్ఫన్ మసీదు ప్రాంతాలను కూకట్‌పల్లి నియోజకవర్గంలోని హస్మత్‌పేట్ డివిజన్‌లో కలపడం వల్ల స్థానిక ప్రజలకు పాలనాపరమైన అసౌకర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు.

**మల్కాజ్‌గిరి సర్కిల్‌కు సంబంధించిన అంశాలు**

నేరేడ్మెట్ డివిజన్ పేరును "డిఫెన్స్ కాలనీ డివిజన్"గా మార్చడంపై పునఃపరిశీలన చేయాలని కోరారు.వినాయక్ నగర్ డివిజన్‌ను "కాకతీయ నగర్ డివిజన్"గా, సఫిల్గుడా డివిజన్‌ను "వినాయక్ నగర్ డివిజన్"గా పేరు మార్పు చేయాలని సూచించారు.మౌలాలి డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజించి, సంతోష్ నగర్, దీనదయాళ్ నగర్, డీ జంక్షన్, గీతానగర్, వెంకటేశ్వర నగర్ ఎక్స్‌టెన్షన్, ఆర్కేజీ కాలనీ మరియు శారదా దేవి హాస్పిటల్ లేన్ ప్రాంతాలను కలుపుకొని నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌ను పాలనా సౌలభ్యం దృష్ట్యా రెండు డివిజన్లుగా విభజించాలని విజ్ఞప్తి చేశారు.మల్కాజ్‌గిరి డివిజన్‌లోని బలరాం నగర్ డివిజన్‌కు "నేరేడ్మెట్ డివిజన్"గా పేరు మార్చాలని సూచించారు. గౌతమ్ నగర్ డివిజన్ – మీర్జల్‌గూడ డివిజన్ పరిధిలో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉన్న కాలనీలు ఒకే డివిజన్‌లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి, పూర్వ పరిశీలన చేసి తగిన తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, అలాగే బి.ఆర్.ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, సాయి గౌడ్, సంపత్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వంశీ ముదిరాజ్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, మోసీన్, పవన్, రేవంత్ రెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో మృతిక ప్రతిభా ప్రదర్శన

## బంగారు, కాంస్య పతకాల సాధన

**మహేశ్వరం డిసెంబర్ 15 (నినాదం)**

హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో దిల్సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్, బడంగ్‌పేట్ విద్యార్థిని మృతిక అద్భుత ప్రతిభను చాటుకుంది. ఎనిమిది సంవత్సరాల వయసున్న నాలుగో తరగతి విద్యార్థినైన మృతిక, అండర్–10 విభాగంలో పాల్గొని ఒక బంగారు పతకం, ఒక కాంస్య పతకం సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల్లో మృతిక చూపిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం క్రీడాభిమానులను ఆకట్టుకుంది. ఈ ఘనవిజయంతో మృతిక తల్లిదండ్రులు లింగాల రాజేంద్రప్రసాద్, తల్లి లింగాల స్రవంతి, అమ్మమ్మ ముక్కెర సత్యమ్మ, తాత సత్యనారాయణ, అలాగే అక్క మృతులిక ఆనందంలో మునిగిపోయారు. ఈ విజయానికి మార్గనిర్దేశం చేసిన కోచ్ లక్ష్మీకాంత్ కి మృతిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మిత్రులు, ఉపాధ్యాయులు మృతికకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అందరూ ఆకాంక్షించారు.



# విధులకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసుల జారీ

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, చట్టబద్ధమైన బాధ్యతలని 2వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 2వ దశ జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన 73 మంది పిఓ, ఓపిఓలకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎన్నికల విధులకు హాజరు కాకపోవడం తీవ్రంగా పరిగణించబడుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో దశ పోలింగ్ సమయంలో విధులకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఎందుకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువులోపు సరైన వివరణ ఇవ్వని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 17న జరుగనున్న 3వ దశ ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# మూడో దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**



జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ పరిధిలో డిసెంబర్ 17 న జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. కాటారం సబ్ డివిజన్‌లోని మహాదేవపూర్, కొయ్యూరు, కాటారం, ముత్తారం మండలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి సైలెంట్ పీరియడ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందన్నారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడటం నిషేధమన్నారు. అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లకు వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు ఇతర ప్రలోభాలు పంపిణీ చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు నిర్వహించినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు.

## డివిజన్‌ల పునర్విభజనపై మేయర్, కమిషనర్‌లతో

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల భేటీ

**హైదరాబాద్, డిసెంబర్ 15 (నినాదం) :**



జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లతో నగరానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు సోమవారం సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్లతో కలిసి కార్పొరేటర్లు మేయర్ , కమిషనర్ లను విడి విడిగా కలిశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై మేయర్, కమిషనర్ లతో వేరు వేరుగా కలిసి చర్చించారు. తమ డివిజన్ ల పునర్విభజన కు సంబంధించి ఫిర్యాదులను తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ డివిజన్ల పునర్విభజనపై అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను సభ్యులు తెలిపేందుకు మంగళవారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న జెనరల్ బాడీ మీటింగ్ లో మాట్లాడే అవకాశం ఇస్తామని మేయర్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ లకు తెలిపారు. మీటింగ్ లో సభ్యులు ఇచ్చే ఇన్ పుట్ లను ప్రభుత్వానికి నివేదిస్తామని మేయర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని కోరామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య బాగా పెరిగింది. కొన్నిచోట్ల హద్దులు, కొత్త డివిజన్లపై జీహెచ్ఎంసీకి అభ్యంతరా ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ మేయర్, కమీషనర్ ను కలిశారు.

NINADAM CINEMA



# 552 కోట్లు వసూలు చేసిన దురంధర్

కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్‌లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్‌లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ

# లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ విడుదల వాయిదా



తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ప్రదీప్ రంగనాథన్. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ యాక్టర్ ఇప్పటికే డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో మంచి హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా రిలీజ్ వాయిదా పడ్డది. మూవీ త్వరలోనే విడుదల కానుందని యూఎస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారికంగా ప్రకటించింది. అయితే కొత్త తేదీ ఎప్పుడనేది మాత్రం చెప్పలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజా టాక్ ప్రకారం ఈ మూవీని వాలెంటైన్ వీక్‌లో వచ్చే ఫిబ్రవరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# బాలీవుడ్ వైపు కాంతారా.. కాంత చూపు



కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడిరచింది.తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది. హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను' అని తెలిపింది.రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది.



## ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో భాగ్యశ్రీ

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడిరగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ సబ్జెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# శ్రీవారిని దర్శించుకున్న రాహుల్ సిప్లిగంజ్ దంపతులు



తిరుమల శ్రీవారిని గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787